# క్రైమ్ మిర్రర్®
THE
Voice of Anti Corruption

హైదరాబాద్
27-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 187

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





# ఫిరాయింపుల్లో 3వ స్థానం!

జాతీయస్థాయిలో తెలంగాణకు దక్కిన గణాంకం

మొదటి స్థానంలో నాగాలాండ్, రెండో స్థానంలో బెంగాల్

ఏడీఆర్ సంస్థ వెల్లడి

తెలంగాణ మరో గుర్తింపు సాధించింది. జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. అదేదో గొప్ప విషయంలో మాత్రం కాదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో. ఇటీవల దేశవ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులు పెరిగిన సంగతి తెలిసిందే. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి ఫిరాయించడం ఒక పొలిటికల్ ట్రెండ్ సెట్టర్ గా మారింది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: అయితే ఇలా పార్టీ ఫిరాయింపుల విషయంలో తెలంగాణ మూడో స్థానంలో నిలిచినట్టు.. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్ సంస్థ తన నివేదికలో ప్రకటించింది. ఈ ఫిరాయింపుల విషయంలో మొదటి స్థానంలో నాగాలాండ్ ఉంది. రెండో స్థానంలో పశ్చిమ బెంగాల్ నిలిచింది.

- మిగతా 3వ పేజీలో



బన్సల్ కు తోడుగా అభయ్ పాటిల్, రేఖా శర్మ

అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం

బలమైన సంస్థాగత వ్యూహంతో కమలదళం

# తెలంగాణలో బిజెపి కొత్త టీం!

తెలంగాణ పై ఫుల్ ఫోకస్ పెట్టింది బిజెపి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కీలక నిర్ణయాలు తీసుకుంటూ వచ్చింది. వివిధ రాష్ట్రాల్లో తమ వ్యూహాలతో బిజెపికి గెలుపు అందించిన నేతలను ఇన్చార్జిలుగా నియమించింది. అందులో భాగంగా పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్కు ధీటుగా బిజెపిని ప్రధాన ప్రతిపక్షంగా నిలబెట్టిన వ్యూహకర్త సునీల్ బన్సల్ ను తెలంగాణ ఇన్చార్జిగా కొనసాగిస్తూనే.. ఆయనకు తోడుగా కర్ణాటక ఎమ్మెల్యే అభయ్ పాటిల్, జాతీయ మహిళా కమిషన్ మాజీ చీఫ్ రేఖ శర్మ లను సహా ఇన్చార్జిలుగా బిజెపి అధిష్టానం నియమించింది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

గతంలో ఉత్తరప్రదేశ్లో అమిత్ షా తో కలిసి పనిచేసే చారిత్రాత్మక విజయాలు అందించిన బన్సల్.. అనంతరం ఒడిస్సా, బెంగాల్, తెలంగాణ క్లస్టర్ బాధ్యతలను చూశారు. ఇప్పుడు తెలంగాణ పై పూర్తిస్థాయి దృష్టి సారించేలా కొత్త టీం రంగంలోకి దిగింది. దీంతో బీజేపీ హై కమాండ్ తెలంగాణను సైతం కైవసం చేసుకునేందుకు గట్టిగా రంగంలోకి దిగినట్లు అర్థం అవుతోంది.

**కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న స్థాయిలో సీట్లు తెచ్చుకోలేకపోయింది బిజెపి. కేవలం ఎనిమిది శాసనసభ స్థానాలకు పరిమితం అయింది. కానీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎనిమిది ఎంపీ స్థానాలను గెలుచుకుంది.

- మిగతా 2వ పేజీలో



## వివేకానందరెడ్డి హత్య కేసులో మలుపు!

అప్రూవర్ గా సునీల్ యాదవ్

ఈడికి కీలక వాంగ్మూలం

మిగతా నిందితులకు సైతం నోటీసులు

సుఫారి రూ.40 కోట్ల చుట్టూ దర్యాప్తు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక మలుపు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును

2లో

## జనసేనలోకి యనమల!

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన సీనియర్ నేత కృష్ణుడు

మొన్నటి ఎన్నికలకు ముందు జగన్ పార్టీకి..

తాజాగా పవన్ కళ్యాణ్ సమక్షంలో చేరిక

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుసుగా షాక్ లు తగులుతూనే ఉన్నాయి. ఆ పార్టీకి సీనియర్ నేతలు ఒక్కొక్కరు గుడ్ బై చెబుతున్నారు. విజయనగరం జిల్లాకు చెందిన చిన్న

- మిగతా 3వ పేజీలో







## హుజురాబాద్ ఉప ఎన్నిక!

బిఆర్ఎస్ కు అగ్నిపరీక్ష

గత ఎన్నికల్లో కాంగ్రెస్ చీల్చిన ఓట్లతో గెలుపు

చివరి నిమిషంలో కౌశిక్ రెడ్డి సెంటిమెంట్ అస్త్రం

ఈసారి ఆ ఛాన్స్ ఉంటుందా?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో ఖైరతాబాద్కు ఉప ఎన్నిక ఖాయం అయ్యింది. మరోవైపు హుజురాబాద్ సైతం ఉప ఎన్నిక ఖాయం అన్న ప్రచారం సాగుతోంది. అసెంబ్లీలో సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు,



## కాళేశ్వరానికి మళ్లీ కళ..

నవంబర్లో అసలు పని మొదలు..!

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు రిపేర్ డేట్ ఫిక్స్

అక్టోబర్ 5న కీలక డిజైన్ల సమర్పణ

2027 వర్షాకాలం నాటికి పనులు పూర్తి చేసే లక్ష్యం

భద్రత విషయంలో నో కాంప్రమైజ్ అంటున్న ప్రభుత్వం

హైదరాబాద్, సెప్టెంబర్ 26: గోదావరి తీరంలో మళ్లీ కదలిక మొదలుకానుంది. ఒకప్పుడు తెలంగాణ నీటి ప్రాజెక్టుల్లో కీలకంగా నిలిచిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మూడు బ్యారేజీల విషయంలో ప్రభుత్వం ఇప్పుడు తదుపరి అడుగు వేయబోతోంది. మేడిగడ్డ,

2లో

## విశాఖ మేయర్గా సీఎం రమేష్ సతీమణి!

మూడు పార్టీలకు కావాల్సిన నేతగా గుర్తింపు

టీడీపీ హై కమాండ్ తో అనుబంధం

ఆపై ఆర్థిక, అంగబలం



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో :** విశాఖ మేయర్ పదవికి విపరీతమైన పోటీ ఉంది కూటమిలో. ఇక్కడ మేయర్ పదవిని కూటమిలోని మూడు పార్టీలు బలంగా కోరుకుంటున్నాయి. అయితే రెండు దశాబ్దాల కాలంగా ఇక్కడ మేయర్ పదవి టిడిపికి చిక్కలేదు. అందుకే ఇక్కడ తమకు

## బిజెపిపై జగన్ తిరుగుబాటు!

కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కామెంట్స్



ఎలక్షన్ కమిషనర్ల వివాదంలో వ్యాఖ్యలు

వామపక్షాలతో స్నేహం

ఇండియా కూటమికి దగ్గరగా సంకేతం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా యూటర్న్ తీసుకుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి వ్యతిరేకంగా పావులు కదుపుతోంది. బిజెపి నుంచి

## హైదరాబాద్ జీపీఓ హోదాపై హీట్.. కేంద్రానికి ఒవైసీ లేఖ

జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి 'బీ'కి మార్చొద్దంటూ విజ్ఞప్తి

హైదరాబాద్ సిటీ డివిజన్లో విలీనం ప్రతిపాదనపైనా అభ్యంతరం

వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న సంస్థగా ప్రస్తావన

కేంద్ర మంత్రులు జోక్యం చేసుకోవాలని ఒవైసీ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 26:** ఒకవైపు హైదరాబాద్కి మారుతున్న రూపురేఖలు.. మరోవైపు నగర చరిత్రతో ముడిపడిన ఓ కీలక సంస్థ హోదాపై

- మిగతా 3వ పేజీలో



## ఖైరతాబాద్ బరిలో కవిత..

ఫామ్హౌస్ నుంచి ప్రభుత్వ ఆస్పత్రుల దాకా ఫుల్ ఫైర్!

ఖైరతాబాద్ ఉపఎన్నికలో తెలంగాణ రక్షణ సేన పోటీ

ఫామ్హౌస్ భూమిపై ఆరోపణలను ఖండించిన కవిత

ప్రభుత్వ వైద్యం, ఆరోగ్య పథకాలపై తీవ్ర విమర్శలు

ఓటర్ల జాబితా సవరణపైనా కవిత అభ్యంతరాలు

- మిగతా 3వ పేజీలో



## మన్మోహన్ భారతరత్న ఇవ్వాలంటూ మోదీకి కీలక విజ్ఞప్తి



హైదరాబాద్, సెప్టెంబర్ 26: హైదరాబాద్ ఐటీ కారిడార్లో ఓ విగ్రహం ఆవిష్కరణ.. అదే సమయంలో దేశ రాజకీయాల్లో మరో చర్చకు తెరతీసిన సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ను స్మరించుకుంటూ ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న'

గచ్చిబౌలి విప్రో సర్కిల్లో మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ

దేశ ఆర్థిక సంస్కరణల్లో ఆయన పాత్రను గుర్తు చేసిన సీఎం

పార్టీలకు అతీతంగా మహనీయులను గౌరవించాలన్న రేవంత్

భారతరత్నపై ప్రధాని మోదీ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

# హుజురాబాద్ ఉప ఎన్నిక!

(మొదటి పేజీ తరువాయి)

ప్రివిలేజ్ కమిటీ విచారణల నేపథ్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై అనర్హత వేటు ఖాయమన్న ప్రచారం నడుస్తోంది. తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఒకవేళ ఉప ఎన్నిక వస్తే కౌశిక్ రెడ్డి తో పాటు భారత రాష్ట్ర సమితి పరిస్థితి ఏంటి అనేది ఇప్పుడు ప్రశ్న. ఎందుకంటే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం పరిస్థితి వేరు. అప్పటి రాజకీయ పరిస్థితులు, చివరి నిమిషంలో ఆడిన భావోద్వేగ డ్రామాలు తెచ్చి పెట్టిన అదృష్టమే కౌశిక్ రెడ్డి విజయం అన్నది జగమెరిగిన సత్యం. ఇప్పుడు మారిన రాజకీయం ఒక చిత్రంలో ఆ పాత ఎత్తుగడలు పనిచేసే అవకాశం లేదు. అందుకే హుజూరాబాద్ ఉప ఎన్నిక అంటేనే ఒక రకమైన భయం గులాబీ పార్టీలో.

**పోలింగుకు రెండు రోజుల ముందు**

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలింగ్కు సరిగ్గా రెండు రోజుల ముందు కౌశిక్ రెడ్డి ఒక సెంటిమెంట్ డ్రామాకు తెర తీశారు. పక్కనే తన తల్లి, కుమార్తెను పెట్టుకుని ప్రెస్ మీట్ పెట్టారు. నాకు ఓట్లేసి గెలిపించకపోతే ఈ నెల మూడున కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటాం. శవయాత్ర చూస్తారు అంటూ బెదిరింపులకు దిగారు. అప్పట్లో అది రాష్ట్ర వ్యాప్తంగా




సంచలనంగా మారింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ప్రజలను బ్లాక్ మెయిల్ చేసిన ఆ వీడియో పై కేసులు నమోదయ్యాయి. ఓటర్లను తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేసిన ఆ వీడియో కౌశిక్ రెడ్డికి ఎంతో లాభం చేకూర్చింది. అటువంటి కౌశిక్ రెడ్డి గెలిచిన తర్వాత ప్రజలకు విశ్వరూపం చూపడం ప్రారంభించారు. వివాదాస్పద వ్యాఖ్యలు, దాడుల సంస్కృతితో ఎన్నో విమర్శలు మూటగట్టుకున్నారు. అటువంటి సెంటిమెంట్ నాటకాలు మరోసారి ప్రదర్శిస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.

**స్వల్ప ఓట్లతో గెలుపు..**

మొన్నటి ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి స్వల్ప ఓట్లతోనే గెలిచారు. త్రిముఖ పోటీలో నెగ్గుకొచ్చారు. పాడి కౌశిక్ రెడ్డికి 80,033 ఓట్లు వచ్చాయి. ఈటల రాజేందర్ కు 63460 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ కు 53,164 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఎక్కువగా ఓట్లు చీల్చడం వల్ల కౌశిక్ రెడ్డి గెలవగలిగారు. అప్పట్లో గులాబీ పార్టీ అధికారంలో ఉండడం.. ఈటెల రాజేందర్ 2చోట్ల పోటీ చేయడం వంటి కారణాలతో.. రెండు జాతీయ పార్టీల మధ్య ఓట్లు చీలిపోయాయి. అది కౌశిక్ రెడ్డికి కలిసి వచ్చింది. అయితే గత మూడేళ్లలో పూర్తిగా పరిస్థితి మారిపోయింది. ఇటీవల జరిగిన స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీ పూర్తిగా నష్టపోయింది. క్షేత్రస్థాయిలో పట్టు కోల్పోయింది. ఇటువంటి సమయంలో ఎన్నిక జరిగితే మాత్రం అది కాంగ్రెస్ వర్సెస్ బిజెపి అన్న పరిస్థితిలోకి మారడం ఖాయం. ఎందుకంటే హుజూరాబాద్ అంటేనే ఈటెల రాజేందర్ కు గుండెకాయ లాంటిది. ప్రస్తుతం ఆయన ఎంపీగా ఉన్న.. నియోజకవర్గంలో మాత్రం ఆయన బలం చెక్కుచెదరలేదు. మరోవైపు అధికార పార్టీగా కాంగ్రెస్ ఉంది. అందుకే అక్కడ ఎన్నిక జరిగితే కాంగ్రెస్, బిజెపి తప్ప కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ ఉండదన్నది విశ్లేషకుల మాట. చూడాలి ఏం జరుగుతుందో..

## వివేకానందరెడ్డి హత్య కేసులో

# మలుపు!

(మొదటి పేజీ తరువాయి)

మరింత వేగవంతం చేసింది. ఇప్పటికే సిబిఐ దర్యాప్తులో అప్రూవర్ గా మారిన దస్తగిరి వాంగ్మూలం ఆధారంగా ఈడి రంగంలో దిగింది. ఈ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్, హవాలా కోణాలపై దృష్టి సారించింది. అందులో భాగంగా ఈ కేసులో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ ను హైదరాబాద్ లోని ఈడి ప్రాంతీయ కార్యాలయంలో అధికారులు సుదీర్ఘంగా విచారించారు. హత్యకు ముందు, ఆ తర్వాత జరిగిన భారీ ఆర్థిక లావాదేవీల గురించి ఆయన ఈడి అధికారులకు పూర్తి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.



**చేతులెత్తేసిన సిబిఐ..**

ఇప్పటికే ఈ కేసులో సిబిఐ దర్యాప్తు ముగించింది. కానీ ఈడీ ఎంట్రీ తో సీన్ మారుతోంది. దాదాపు రూ.40 కోట్ల హవాలా లావాదేవీలు,.. ఫండింగ్ వ్యవహారంపై ఈడి ఫుల్ ఫోకస్ చేసింది. వివేకానంద రెడ్డి హత్య ఒప్పందంలో భాగంగా సునీల్ యాదవ్ కు అందినట్లు చెబుతున్న ఐదు కోట్ల రూపాయలు నగదు ఎక్కడి నుంచి వచ్చింది? దస్తగిరికి ఇచ్చిన కోటి రూపాయల నగదు అందులోనిదేనా? వేరొకరు సమకూర్చారా? అధికారులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. నిందితుల బ్యాంకు ఖాతాలు, కుటుంబ సభ్యుల ఆర్థిక లావాదేవీల వివరాలతో పాటు డిజిటల్ ఆధారాలను అధికారులు పరిశీలించారు. గూగుల్ టేక్ అవుట్ డేటా, కాల్ డేటా రికార్డులను సునీల్ యాదవ్ ముందుంచి హత్య జరిగిన రోజు ఆయన కదలికలపై ఆరా తీశారు. సమగ్ర వివరాలను సేకరించారు. అయితే అప్పటి పరిస్థితిని వివరించిన సునీల్ యాదవ్ తనకు ప్రాణహాని ఉందని.. రక్షణ కల్పించాలని కోరినట్లు సమాచారం.

**ఆ ఇద్దరికీ నోటీసులు..**

వివేకానంద రెడ్డి హత్య కేసులో ఏ 1 నిందితుడిగా ఉన్నారు ఎర్ర గంగిరెడ్డి. ఏ3గా ఉమా శంకర్ రెడ్డిలను కూడా విచారణకు హాజరు కావాలంటూ ఈడీ అధికారులు నోటీసులు జారీ చేయడం విశేషం. సునీల్ యాదవ్ ఇచ్చిన సమాచారం, బ్యాంకు రికార్డుల ఆధారంగా వీరిని విచారించనుండడంతో ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయి అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ఈడి ఎంట్రీ తో మారిన సీన్..**

వాస్తవానికి వివేకానంద రెడ్డి హత్య కేసు ముగిసిన అంశం అని అందరూ భావించారు. సిబిఐ కూడా చేతులెత్తేసినట్లు వార్తలు వచ్చాయి. ఇటువంటి క్రమంలో ఈడి ఎంట్రీ ఇవ్వడంతో సీన్ మారింది. సుఫారీ కోణంలో 40 కోట్ల రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకే మొత్తం ఈడి రంగంలోకి దిగి దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈడి ఎంట్రీ తో దీనికి సంబంధించిన మనీలాండరింగ్, ఆర్థిక మూలాలు బయటపడుతుండడం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఆధారాలతో సహా సాగుతున్న ఈ దర్యాప్తు రానున్న రోజుల్లో కీలక మలుపులు, సంచలనాలు సైతం నమోదు చేసే అవకాశం ఉంది.

# తెలంగాణలో బిజెపి కొత్త టీం!

(మొదటి పేజీ తరువాయి)

అధికార కాంగ్రెస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయం అని గట్టి సంకేతాలు పంపింది. 35 శాతానికి పైగా ఓటు షేర్ సాధించింది. తెలంగాణలో కాంగ్రెస్కు ఏకైక ప్రత్యామ్నాయం తామేన్ అన్న సంకేతాన్ని ప్రజల్లో బలంగా నాటింది. అయితే ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న గులాబీ పార్టీ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. క్షేత్రస్థాయిలో క్యాడర్ను కాపాడుకునేందుకు ఆపసోపాలు పడుతోంది. అలా ఖాళీ అవుతున్న స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పుడు బన్సల్ టీం రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. బూత్ స్థాయి నెట్వర్క్ నిర్వహణలో బన్సల్ కు మంచి పేరు ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి ఈ పట్టును పెంచేందుకు సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు.



**ఆ ఇద్దరిదీ మంచి ట్రాక్ రికార్డు..**

మరోవైపు బన్సల్ కు సహాయ నేతలుగా కొత్త బృందంలో అభయ్ పాటిల్, రేఖ శర్మల ఎంపిక కూడా అత్యంత వ్యూహాత్మకంగా జరిగింది. కర్ణాటకలోని బెలగావి నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. అట్టడుగు స్థాయి సంస్థ గత నిర్మాణం పై అపారమైన అనుభవం ఉన్న అభయ్ పాటిల్.. కర్ణాటక సరిహద్దు జిల్లాలతో పాటు తెలంగాణ గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గం వర్గాల్లో పార్టీని పరుగులు పెట్టించేందుకు తోడ్పడనున్నారు. మరోవైపు జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా సుదీర్ఘకాలం పనిచేశారు రేఖా శర్మ. ఆమె నియామకం ద్వారా క్షేత్రస్థాయిలో మహిళా ఓటు బ్యాంకు ను ఆకర్షించేందుకు అధిష్టానం ప్రణాళికలు రచిస్తోంది.

**అంత సులువు కాదు..**

వాస్తవానికి బన్సల్ బెంగాల్లో చూపించిన దూకుడు.. తెలంగాణలో అమలు చేసేందుకు అంత సులువు కాదు. అక్కడ కమ్యూనిస్టులు జీరో కావడం వల్లే బీజేపీ పని సులువు అయింది. తెలంగాణలో గులాబీ పార్టీకి ఇంకా బలమైన సంస్థాగత పునాది ఉంది. ఆపై బలమైన ఓటు బ్యాంకు కూడా ఉంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాలంటే కేవలం భావోద్వేగం, సిద్ధాంతపరమైన అంశాలే కాకుండా.. ప్రజా సమస్యలపై రాజీలేని క్షేత్రస్థాయి పోరాటాలు చేయాల్సి ఉంటుంది. గత కొన్ని రోజులుగా చూసుకుంటే బీజేపీ నుండి అటువంటి ప్రయత్నాలు జరగలేదు. సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన ఊపును మున్సిపల్ ఎన్నికల్లో చూపలేకపోయింది బిజెపి. ఇంకా రెండేళ్ల వ్యవధి మాత్రమే ఉంది. మరి బన్సల్ టీం ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.

# ఖైరతాబాద్ బరిలో కవిత..

హైదరాబాద్, సెప్టెంబర్ 26: హైదరాబాద్ రాజకీయాల్లో మరో కొత్త అధ్యాయం మొదలైంది. ఖైరతాబాద్ ఉపఎన్నికలో తెలంగాణ రక్షణ సేనను నేరుగా బరిలోకి దించనున్నట్లు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. దీంతో ఇప్పటికే హాట్‌టాపిక్‌గా మారిన ఈ ఉపఎన్నిక చుట్టూ రాజకీయ చర్చ మరింత పెరిగింది. ఎన్నికల ప్రకటనతో పాటు కవిత పలు రాజకీయ అంశాలపై తన వైఖరిని వెల్లడించారు. పార్టీ మారిన ప్రజాప్రతినిధులు మరో పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేయడాన్ని ఆమె ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారాన్ని ఉద్దేశించినవేనన్న రాజకీయ చర్చ మొదలైంది. మరోవైపు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపైనా కవిత అభ్యంతరాలు వ్యక్తం చేశారు. క్లరికల్ తప్పుల పేరుతో ఓట్లు తొలగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో బీజేపీకి అనుకూలంగా కుట్ర జరుగుతోందన్న చర్చ ప్రజల్లో ఉందని ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణపై ఇతర రాజకీయ వర్గాలు కూడా ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. అయితే కవిత వ్యాఖ్యల్లో మరో అంశం కూడా ప్రత్యేకంగా నిలిచింది. తన ఫామ్‌హౌస్‌పై వస్తున్న భూకబ్జా ఆరోపణలను ఆమె పూర్తిగా ఖండించారు. తనకు ఇనాం, అసైన్డ్ లేదా కబ్జా భూమి లేదని, ఫామ్‌హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో కూడా లేదని చెప్పారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించినట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితిపై కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ రిమ్స్‌లో చిన్నారుల మరణాలను ప్రస్తావిస్తూ విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం తక్షణమే చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. జిల్లాల కలెక్టర్లు హాస్టళ్లు, ప్రభుత్వ ఆస్పత్రులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని కోరారు. ఖైరతాబాద్ ఉపఎన్నికను నేరుగా ఎదుర్కొంటామని ప్రకటించడం.. మరోవైపు ఫామ్‌హౌస్ ఆరోపణలపై వివరణ ఇవ్వడం.. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తడం---కవిత తాజా వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో పలు అంశాలు ఒకేసారి తెరపైకి వచ్చాయి.

# విశాఖ మేయర్‌గా సీఎం రమేష్ సతీమణి!

ఈసారి విడిచి పెట్టాలని తెలుగుదేశం పార్టీ బలంగా కోరుతోంది. ప్రధానంగా గంటా శ్రీనివాసరావు కుమారుడు రవితేజ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మరోవైపు బీసీ సామాజిక వర్గాలనుంచి కూడా బలమైన డిమాండ్ ఉంది. ఇంకోవైపు జీవీఎంసీ పరిధిలో జనసేన ఎమ్మెల్యేలు ఉండడంతో తమకు విడిచి పెట్టాలన్న వినతి వినిపిస్తోంది ఆ పార్టీ నుంచి. అయితే విశాఖలో తమకు కూడా బలం ఉన్నందున.. మేయర్ పదవి తమకే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు కమలం నాయకులు. ఇలా రకరకాల ప్రచారాల నడుమ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవి మరింత జఠిలం అవుతోంది.

**అనూహ్యంగా తెరపై.. :** అయితే ఇప్పుడు అనూహ్యంగా విశాఖ మేయర్ పదవి విషయంలో ఎంపీ సీఎం రమేష్ సతీమణి పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం సీఎం రమేష్ అనకాపల్లి బిజెపి ఎంపీ. రాయలసీమ జిల్లాలకు చెందిన ఆయన ఉత్తరాంధ్ర వచ్చి మరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. కమలం గుర్తు తెలియని చోట కూడా సత్తారు. అయితే విశాఖ మేయర్ పదవి విషయంలో మూడు పార్టీల మధ్య సంక్లిష్టత నెలకొన్న నేపథ్యంలో.. సీఎం రమేష్ సడన్ ఎంట్రీ ఇచ్చారు. తన భార్య శ్రీదేవిని పోటీలో పెట్టేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ హై కమాండ్ కు దగ్గర వ్యక్తి.. ఆపై బీజేపీలో కూడా పరపతి ఉన్న నేత.. అన్నింటికీ మించి ఆర్థిక, అంగ బలం ఉన్న నాయకుడు కావడంతో సీఎం రమేష్ సతీమణి శ్రీదేవికి మేయర్ పదవి ఖరారు కావచ్చు.

**టీడీపీ తో మంచి అనుబంధం..:** తెలుగుదేశం పార్టీతో మూడు దశాబ్దాల అనుబంధం సీఎం రమేష్ ది. మొన్నటి ఎన్నికల్లో టిడిపి, బిజెపి మధ్య పొత్తు కుదిర్చిన వారిలో సీఎం రమేష్ ముఖ్యులు. అటువంటి సీఎం రమేష్ తలచుకుంటే ఆయన సతీమణికి మేయర్ సీటు దక్కడం అంత కష్టమేమీ కాదు. మహిళా కోటాలో.. అందునా బిసి కోటాలో తప్పకుండా ఆయన చాన్స్ దక్కించుకునే అవకాశం ఉంది. ఏపీలో 17 కార్పొరేషన్లు ఉన్నాయి. అందులో కొన్ని మహిళలకు కేటాయించాల్సి ఉంటుంది. ఆ రిజర్వేషన్లు కూడా చూసుకొని అన్నిచోట్ల సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో విశాఖ మేయర్ పీఠాన్ని మహిళలకు రిజర్వ్ చేస్తే.. మరోచోట ఓపెన్ క్యాటగిరి అవుతుందని లెక్కలు ఉన్నాయి. అంతేకాదు గ్రేటర్ విశాఖ లాంటి పెద్ద మున్సిపల్ కార్పొరేషన్ కు మహిళలకు కేటాయించామని గొప్పగా చెప్పుకోవచ్చు. సీఎం రమేష్ సతీమణికి టికెట్ ఇస్తే మూడు పార్టీలు సమన్వయంతో పనిచేసే అవకాశం ఉంది. ఆశావహులు సైతం వెనక్కి తగ్గే పరిస్థితి ఉంటుంది. ఇప్పటికే అనకాపల్లి ఎంపీగా గెలిచి నాన్ లోకల్ అనే ఫీలింగ్ ను తొలగించుకున్నారు సీఎం రమేష్. తప్పకుండా ఆయనకు కలిసి వచ్చే అవకాశాలు ఎక్కువ.

# బిజెపిపై జగన్ తిరుగుబాటు!

మునుపటి సహకారం లభించకపోగా.. పాత కేసులు తెరపైకి వస్తుండడంతో జగన్ పునరాలోచనలో పడ్డారు. ఇలానే ఉంటే ఎటు కాకుండా పోతామని చెప్పి జాతీయస్థాయిలో తన రాజకీయ వైఖరిని మార్చుకునే పనిలో పడ్డారు. కాంగ్రెస్ ను విభేదించి ఏ దూకుడు ప్రదర్శించారో.. ఇప్పుడు అదే దూకుడు పెంచాలని చూస్తున్నారు. బిజెపితో తెరవెనుక స్నేహాన్ని కూడా విడిచి పెట్టాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల జరుగుతున్న పరిణామాలు కూడా ఈ విషయాలను స్పష్టం చేస్తున్నాయి. వామపక్షాలతో స్నేహం ఒకవైపు.. ఎన్నికల కమిషన్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా జగన్ గళం ఎత్తడం ఈ అనుమానాలను బలం చేకూరుస్తోంది.

**దక్షిణాది నుంచి జగన్..**

ఎలక్షన్ కమిషన్ కు సంబంధించి దేశవ్యాప్తంగా వివాదం నడుస్తోంది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు గట్టిగానే తమ వాయిస్ వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అయితే ఓ రేంజ్ లో ఉద్యమం చేసినంత పని చేస్తోంది. అయితే దక్షిణాది రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ తప్ప ఏ పార్టీ ఇంతవరకు స్పందించలేదు. సరిగ్గా ఇటువంటి సమయంలో జగన్ స్పందించారు. రాజ్యాంగబద్ధవ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఉన్న నాడే.. ప్రజాస్వామ్యం నిలబడుతుంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేస్తూ ట్వీట్ చేశారు జగన్. తద్వారా కేంద్ర ప్రభుత్వ వైఖరి తప్పు అన్నట్టు సంకేతాలు పంపించారు. దక్షిణ భారతదేశంలో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులతో పాటు ఆ పార్టీ నేతలు ఎలక్షన్ కమిషనర్ల విషయంలో కేంద్ర వైఖరిని తప్పుపడుతున్నారు. ఇతర ప్రాంతీయ పార్టీ నేతలు ఎవరు ఇంతవరకు తప్పు పట్టిన దాఖలాలు లేవు. కానీ జగన్ ఏకంగా కేంద్రం పై తిరుగుబాటు చేసినంత మాదిరిగా వ్యాఖ్యానాలు చేయడం విశేషం.

**వామపక్షాలతో దోస్తీ..**

వాస్తవానికి సిద్ధాంత పరంగా బిజెపిని దారుణంగా వ్యతిరేకిస్తాయి వామపక్షాలు. అటువంటి వామపక్షాలతో స్నేహం కోసం జగన్మోహన్ రెడ్డి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఏకంగా జగన్ నివాసానికి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ వెళ్లి చర్చలు జరిపారు. కేవలం జగన్మోహన్ రెడ్డిని ఇండియా కూటమిలోకి ఆహ్వానించేందుకు ఒక దూతగా రామకృష్ణ వెళ్లినట్లు ప్రచారం నడుస్తోంది. అయితే జగన్ ఈ నిర్ణయానికి రావడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. మునుపటి సహకారం బిజెపి నుంచి లభించడం లేదు. ఆపై వివేకానంద రెడ్డి హత్య కేసులో ఈడి ఎంట్రీ ఇచ్చి షాక్ ఇచ్చింది. తనపై ఉన్న పాత కేసులు కూడా మళ్లీ తెరపైకి వచ్చి బెయిల్ రద్దయ్యే అవకాశం ఉంది. మరోవైపు తెలుగుదేశం అధినేత చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ కు కేంద్ర పెద్దల నుంచి మంచి సహకారం అందుతోంది. నేరుగా బిజెపితో కలిసే చాన్స్ లేదు. పోనీ పరోక్ష సహకారం అందుతుందంటే అది కనిపించడం లేదు. అందుకే బిజెపికి దూరంగా జరిగి.. అవసరం అనుకుంటే తిరుగుబాటు చేయడం ఉత్తమమైన నిర్ణయానికి జగన్ వచ్చినట్లు స్పష్టం అవుతుంది.

## ఈఎంఐ పద్ధతిలో లంచం.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ మహిళా సీడీపీవో

### జగిత్యాల జిల్లాలో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సీడీపీవో

లంచాన్ని నెలవారీ వాయిదాల రూపంలో వసూలు చేస్తున్న ఓ ప్రభుత్వ అధికారిణి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ ఘటన తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. మెట్‌పల్లి చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సీడీపీవో)గా పనిచేస్తున్న దారోజు పద్మ, తన పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలపై నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుంటారు. అయితే, ఈ తనిఖీల్లో ప్రతికూల నివేదికలు ఇవ్వకుండా ఉండేందుకు గాను, ఆమె పరిధిలోని 21 మంది అంగన్వాడీ సూపర్‌వైజర్ల నుంచి నెలవారీ మామూళ్లు డిమాండ్ చేశారు. దీని ప్రకారం, ఒక్కో సూపర్‌వైజర్ నెలకు రూ. 1000 చొప్పున ఆమెకు లంచంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో, మూడు నెలలకు సంబంధించిన మొత్తాన్ని ఆమె ఏకమొత్తంగా వసూలు చేసేందుకు సిద్ధమయ్యారు. 21 మంది నుంచి రూ.63,000 లంచం తీసుకుంటుండగా, పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు వలపన్ని ఆమెను పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న సమయంలో పద్మను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఒక ప్రభుత్వ అధికారిణి ఇలా నెలవారీ పద్ధతిలో లంచం వసూలు చేయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.




# ఫిరాయింపుల్లో 3వ స్థానం!

మూడో స్థానాన్ని తెలంగాణ ఆక్రమించింది. 2022 నుంచి 2026 మధ్యకాలంలో గెలిచిన తర్వాత పార్టీలు మారిన సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలను పరిగణలోకి తీసుకొని ఏడిఆర్ సంస్థ ఒక రిపోర్టును విడుదల చేసింది.

**ఫిరాయింపులకు ప్రోత్సాహం..**

ఆ పార్టీ.. ఈ పార్టీ అన్న తేడా లేదు కానీ.. ఫిరాయింపులను ప్రతి రాజకీయ పార్టీ ప్రోత్సహిస్తోంది. ఎక్కువగా అధికార పార్టీలు విపక్షాలను నిర్వీర్యం చేసేందుకు ఈ ఫిరాయింపుల అస్త్రాన్ని ప్రయోగిస్తున్నాయి. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రాంతీయ ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే క్రమంలో ఒక మైండ్ గేమ్ ఆడుతూ వచ్చింది. నేరుగా ఫిరాయింపు ఎమ్మెల్యేలను బిజెపిలో చేర్చకుండా.. ప్రాంతీయ పార్టీల నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ ప్రత్యేక శిబిరం గాను.. లేకుంటే నాయకత్వం మార్పు దిశగా వారిని ప్రోత్సహించడం విశేషం. బిజెపి తన చేతికి మట్టి అంటకుండా ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ వచ్చింది. ఇప్పుడు ప్రతి రాష్ట్రంలోనూ ఫిరాయింపులు అనేవి సర్వసాధారణంగా మారిపోయాయి.

**నాగాలాండ్ లో భారీగా..**




ఫిరాయింపుల్లో మొదటి స్థానంలో నిలిచిన నాగాలాండ్ లో పరిస్థితిని ఒక్కసారి గమనిస్తే.. అక్కడ 32 మంది ఎమ్మెల్యేలు నాగాలాండ్ లోని నాగా పీపుల్స్ ఫ్రంట్ లో చేరారు. అదే సమయంలో ఏడుగురు రాజ్యసభ సభ్యులు, 22 మంది ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. నేషనల్ లిస్టు సిటిజన్ సాఫ్ట్ ఇండియాలో 20 మంది ఎంపీలు చేరారు. ఇదంతా ఈ నాలుగేళ్ల కాలంలో జరిగింది. అందుకే ఫిరాయింపులలో నాగాలాండ్ తొలి స్థానంలో నిలిచింది. మరోవైపు పశ్చిమ బెంగాల్ రెండో స్థానంలో నిలవడం విశేషం. మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బిజెపి అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో బెంగాల్ విపక్ష తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన 20 మంది ఎంపీలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. ఇక మూడో స్థానంలో ఉన్న తెలంగాణలో గులాబీ పార్టీకి చెందిన తొమ్మిది మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలో ఫిరాయించారు. అయితే ఏడిఆర్ చెబుతున్న గణాంకాల బట్టి చూస్తే.. మొత్తం 111 మంది ఫిరాయింపు ప్రజాప్రతినిధుల్లో ఏ ఒక్కరూ బీజేపీకి చెందినవారు లేకపోవడం గమనార్హం.

**కీలక సూచనలు సైతం..**

మరోవైపు పార్టీ ఫిరాయింపులకు సంబంధించి వివరాలు వెల్లడించడమే కాదు.. కొన్ని రకాల సూచనలు కూడా చేసింది ఏడిఆర్ సంస్థ. ఫిరాయింపు ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేసి అధికారాన్ని స్పీకర్ కు కాకుండా.. రాష్ట్రపతి తో పాటు ఆ రాష్ట్ర గవర్నర్కు అప్పగించాలని చెబుతోంది. అయితే ఇది ఎన్నికల సంఘం సలహా మేరకు జరగాలని చెబుతోంది. అయితే జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో ఫిరాయింపుల అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఈ స్థాయిలో తెలంగాణలో ఫిరాయింపులు జరుగుతున్నాయా? అనే బలమైన చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఇదే హార్ట్ టాపిక్ అవుతోంది.

# మన్మోహన్ భారతరత్న ఇవ్వాలంటూ మోదీకి కీలక విజ్ఞప్తి

ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. గచ్చిబౌలిలోని విప్రో సర్కిల్ వద్ద మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా రేవంత్ ఈ విజ్ఞప్తి చేశారు. మన్మోహన్ సింగ్‌ను కేవలం మాజీ ప్రధానమంత్రిగా కాకుండా.. దేశ ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేసిన నాయకుడిగా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. మౌనాన్ని తన భాషగా చేసుకుని సమర్థవంతమైన పాలన అందించిన రాజనీతిజ్ఞుడిగా ఆయన సేవలను గుర్తుచేశారు. అలాంటి వ్యక్తికి భారతరత్న ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా చొరవ చూపాలని సీఎం కోరారు. రాజకీయ పార్టీలకు అతీతంగా దేశానికి సేవ చేసిన మేధావులు, నాయకులను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

**ఆర్థిక సంస్కరణల నుంచి ఐటీ కారిడార్ వరకు..**

దేశం తీవ్రమైన ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో మన్మోహన్ సింగ్ కీలక బాధ్యతలు చేపట్టారని రేవంత్ గుర్తుచేశారు. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావుతో కలిసి ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ప్రగతికి పునాది వేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాల అభివృద్ధి వెనుక ఆ సంస్కరణల



ప్రభావం ఉందని సీఎం వివరించారు. 1991లో ఆర్థిక సంస్కరణల సమయంలో మన్మోహన్ సింగ్ పోషించిన పాత్రను కూడా ప్రస్తావించారు. భూసేకరణ చట్టం ద్వారా భూములు కోల్పోయే వారికి రక్షణ కల్పించేందుకు తీసుకున్న చర్యలను కూడా రేవంత్ ప్రస్తావించారు. భూనిర్వాసితుల అంగీకారానికి ప్రాధాన్యం ఇచ్చిన విధానాలను గుర్తుచేశారు.

**కొత్త తరానికి స్ఫూర్తి..**

మన్మోహన్ సింగ్ జీవితం, ఆయన ఆలోచనా విధానం నేటి యువతకు, ముఖ్యంగా జెన్-జెడ్ తరానికి కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన సేవలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరానికి మళ్లీ కళ..

అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులకు నవంబర్ రెండో వారం నుంచి శ్రీకారం చుట్టాలని నిర్ణయించినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటివరకు జరిగిన అధ్యయనాలు, సాంకేతిక పరిశీలనల ఆధారంగా పునరుద్ధరణకు అవసరమైన డిజైన్లను సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ డిజైన్లను అక్టోబర్ 5న కేంద్ర జల సంఘం (జసౌజ) సాంకేతిక పర్యవేక్షణ కమిటీకి సమర్పించనున్నారు. కేంద్ర సంస్థల నుంచి అవసరమైన సాంకేతిక అనుమతులు వచ్చిన వెంటనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించనున్నారు. అయితే ఈసారి పనులను వేగం కంటే భద్రత, నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే చీణూూా సహా వివిధ నిపుణుల కమిటీలు చేసిన సూచనలు, లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని ప్రభుత్వం చెబుతోంది. గతంలోనూ తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరణకు ముందు జియోటెక్నికల్, జియోఫిజికల్ పరీక్షలు, నమూనాల సేకరణ వంటి సాంకేతిక పరిశోధనలకు ప్రాధాన్యం ఇచ్చింది. ఇక ముందున్న టార్గెట్ కూడా స్పష్టంగానే ఉంది. 2027 వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా మూడు బ్యారేజీల పునరుద్ధరణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అంటే రాబోయే నెలలు కాళేశ్వరం పునరుద్ధరణకు అత్యంత కీలకంగా మారనున్నాయి. ప్రభుత్వం చెబుతున్నదాని ప్రకారం ఇది కేవలం మరమ్మతుల వ్యవహారం కాదు. మూడు బ్యారేజీల భద్రతను పటిష్ఠం చేసి, వాటిని పూర్తి సామర్థ్యంతో తిరిగి వినియోగంలోకి తీసుకురావడమే ప్రధాన ఉద్దేశం. అక్టోబర్ 5న డిజైన్లపై ఏం తేలుతుంది? నవంబర్‌లో పనులు ఎలా మొదలవుతాయి? 2027 వర్షాకాలానికి ముందే లక్ష్యం చేరుతుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# జనసేనలోకి యనమల!

శ్రీను రాజీనామాతో ఆ పార్టీలో ఒక కుదుపు ఏర్పడింది. అది మరవకముందే గోదావరి జిల్లాలకు చెందిన కీలక నేత యనమల కృష్ణుడు వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఈయన మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సోదరుడు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ గెలుపు కోసం కృషి చేశారు. కానీ ఎన్నికల్లో టిడిపి



కూటమి గెలవడంతో వైసీపీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయం తీసుకున్నారు. వైసీపీకి రాజీనామా చేసిన వెంటనే జనసేన కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు.

**ద్వితీయ శ్రేణి నాయకులు..**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గానికి చెందిన చాలామంది నేతలు కృష్ణుడు వెంట జనసేనలో చేరడం విశేషం. తుని నియోజకవర్గ రాజకీయాల్లో దశాబ్దాలుగా యనమల కుటుంబానికి బలమైన పట్టు ఉంది. గతంలో తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరించారు యనమల కృష్ణుడు. 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో యనమల కృష్ణుడును కాదని.. ఆయన సోదరుడు యనమల రామకృష్ణుడు కుమార్ దివ్యకు హై కమాండ్ టికెట్ ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని విభేదిస్తూ కృష్ణుడు వైసీపీలో చేరారు. ఆ ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేశారు. అయినా సరే టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. తదనంతర పరిణామాలతో ఆయన వైసీపీలో ఇమడలేక ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు.

**అనూహ్య నిర్ణయం..**

ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి యనమల కృష్ణుడు పార్టీ మారుతారు అంటూ పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. జనసేనలో చేరుతారని టాక్ నడిచింది. తాజాగా ఆయన నిర్ణయం తీసుకున్నారు. జనసేనలో చేరితేనే నియోజకవర్గంలో తనకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ఈ నిర్ణయానికి వచ్చారు. జనసేన ముఖ్య నేతలతో సంప్రదింపులు జరిపి.. చివరకు శుక్రవారం పవన్ కళ్యాణ్ సమక్షంలో అధికారికంగా పార్టీ కండువా కప్పుకున్నారు. గోదావరి జిల్లాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంతంతమాత్రంగానే ఉంది. తాజాగా యనమల కృష్ణుడు పార్టీకి గుడ్ బై చెప్పడంతో చాలా పెద్ద నష్టం జరిగింది. కృష్ణుడు బాటలోనే మరి కొంతమంది వైసీపీ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది.

### తెలంగాణ ధిక్కార స్వరం చాకలి ఐలమ్మ..

# మాజీ సీఎం కేసీఆర్ ఘన నివాళి

- **తెలంగాణ తెగువను గుర్తు చేసిన మాజీ ముఖ్యమంత్రి**
- **రైతాంగ హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రస్తావించిన కేసీఆర్**
- **యువతకు ఐలమ్మ స్ఫూర్తి అవసరమని వ్యాఖ్య**
- **ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత తమదేనన్న కేసీఆర్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 26:** ఒక సాధారణ మహిళగా మొదలైన జీవితం.. అణచివేతను ప్రశ్నించే స్థాయికి ఎదిగిన పోరాటం.. తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిన చాకలి ఐలమ్మ. ఆమె 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆమె పోరాటాన్ని స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఐలమ్మను తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి నిలువెత్తు రూపంగా కేసీఆర్ అభివర్ణించారు. నాటి రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఎదురించి రైతాంగ హక్కుల కోసం పోరాడిన ధీర వనితగా కొనియాడారు. అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆమె ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన పోరాటంగా మాత్రమే చూడకూడదని కేసీఆర్ అన్నారు. చట్టపరమైన మార్గాల్లో కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందడం ద్వారా ఆమె ప్రజాస్వామ్యంపై తన నిబద్ధతను కూడా చాటారని గుర్తు చేశారు. నేటి తరానికి ఐలమ్మ జీవితం ఒక స్ఫూర్తిదాయక అధ్యాయమని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో ఆమె పోరాట స్ఫూర్తి అవసరమని అన్నారు. తాను చేపట్టిన శాంతియుత మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఐలమ్మ స్ఫూర్తి భాగమైందని వివరించారు. ఐలమ్మ చరిత్ర భావితరాలకు చేరాలనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయాన్ని ప్రారంభించామని కేసీఆర్ తెలిపారు. ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా మహిళలు, పిల్లలు, రైతులు, వివిధ కులవృత్తుల అభివృద్ధికి తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని పేర్కొన్నారు. కులవృత్తులకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశామని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా పనిచేశామని కేసీఆర్ అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె పోరాటాన్ని గుర్తుచేసిన కేసీఆర్.. ఆ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

### హైదరాబాద్ జీపీఓ హోదాపై హీట్..

# కేంద్రానికి ఒవైసీ లేఖ

చర్చ మొదలైంది. హైదరాబాద్ జనరల్ పోస్టాఫీస్ (జీపీఓ) స్థాయిని తగ్గించే ప్రతిపాదనపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆయన లేఖ రాయడంతో వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలకు ఒవైసీ లేఖ పంపారు. జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి గ్రూప్ 'బీ'కి మార్చడంతో పాటు హైదరాబాద్ సిటీ డివిజన్‌లో విలీనం చేయాలన్న ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు. జీపీఓకు ఉన్న చారిత్రక ప్రాధాన్యతతో పాటు ప్రస్తుత పనిభారాన్ని కూడా ఆయన లేఖలో ప్రస్తావించారు. హైదరాబాద్ హెడ్ పోస్టాఫీస్ పరిధిలోని మెయిల్ కార్యకలాపాల్లో జీపీఓకు గణనీయమైన వాటా ఉందని, దాని డెలివరీ పరిధి కూడా విస్తరిస్తోందని పేర్కొన్నారు. ఇక్కడ మరో ప్రత్యేకతను కూడా ఒవైసీ ప్రస్తావించారు. తెలంగాణలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో జీపీఓలోనే ఉందని తెలిపారు. తపాలా స్టాంపుల సేకరణ, పోస్టల్ చరిత్రకు సంబంధించిన కార్యకలాపాలకు ఇది కీలక కేంద్రంగా ఉందని వివరించారు. జీపీఓ ఉద్యోగులు తమ అభ్యంతరాలను తెలియజేస్తూ ఇచ్చిన వినతిపత్రాన్ని కూడా లేఖకు జత చేసినట్లు ఒవైసీ తెలిపారు. ప్రజలకు అందుతున్న సేవలు, సంస్థ చారిత్రక గుర్తింపును దృష్టిలో పెట్టుకుని కేంద్ర మంత్రులు జోక్యం చేసుకోవాలని కోరారు. హోదా తగ్గింపు, విలీనం ప్రతిపాదనలను రద్దు చేసి.. చీఫ్ పోస్ట్‌మాస్టర్ ఆధ్వర్యంలో స్వతంత్ర గ్రూప్ 'ఏ' సంస్థగానే హైదరాబాద్ జీపీఓను కొనసాగించాలని ఒవైసీ కోరడంతో ఇప్పుడు కేంద్రం నిర్ణయం ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595





# ఏఐకేఎంఎస్ మహాసభలను జయప్రదంకై ట్రాక్టర్ల ర్యాలీ

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చిల్పకుంట్ల, నూతనకల్ మండల కేంద్రంలో ట్రాక్టర్ లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఎ ఐ కె ఎం ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు,జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై రైతులు కూలీలు ఏకమై పోరాడాలని వారి పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు రైతులకు 12000 ఇస్తామని,వ్యవసాయ రంగాన్ని రక్షిస్తామని ప్రగల్బాలు పలికిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని దార దత్తం చేస్తూ నూతన వ్యవసాయ రంగ చట్టాలతో పల్లెలో నివసించే రైతులను దివాలా తీపిస్తున్నారని వారు అన్నారు. నూతన యూరియా,పొటాష్ యాప్ లను తీసుకొచ్చి రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేయడం వల్ల సరైన సమయానికి ఎరువులు అందకపోవడం వల్ల రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు.మరోపక్క వర్షాలు రాక వ్యవసాయం మొత్తం బీడుబడిపోయిందని కౌలుకు తీసుకున్న రైతుల పరిస్థితి అగోమ్యాగోచరంగా మారిందని వారు అన్నారు.ఇలాంటి సమస్యలపై చర్చించడం కోసం ఈ దేశ రైతాంగ సమస్యల గురించి భవిష్యత్తు కార్యక్రమం గురించి చర్చించడం కోసం ఈ దేశవ్యాప్తంగా జరిగే మహాసభలను రైతులు కూలీలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ( ఎంఎల్) న్యూడెమోక్రసీ చిల్పకుంట్ల గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య , పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న అశోక్, భూపాల్ రెడ్డి,గడ్డం జానయ్య,శ్రీను,రాము, కూసు ఉప్పలయ్య,బోలగని రమేష్, బిక్కి రవి, జాతంగీ సతీష్,సత్తయ్య,లింగయ,రాజు,మహేష్,గణేష్,కూసు వెంకన్నమహేందర్,తదితరులు పాల్గొన్నారు.





## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని దాత తీగలకరుణశ్రీ, గిరిధర్ రెడ్డి, ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వామ్య, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళా చైతన్యానికి, సామాజిక న్యాయానికి ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి,జిల్లా అధ్యక్షుడు వీరమల్ల వెంకన్న, మండల నాయకులు మైలారపు ఉపలయ్య, వీరమల్లశ్రీను, నర్సయ్య, భాను వంశీ , వెంకటేష్,యాదగిరి, శ్రీకాంత్, నెల్లుట్ల మహేష్, రాము, వెంకన్న, పసుల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్‌పేట్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆమె చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. చాకలి ఐలమ్మ త్యాగాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ సర్కిల్-16 అధికారులు, సిబ్బంది పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి గ్రామానికి చెందిన చలిచీమల రామచంద్రయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా నాయకులు శానామోని పాండు, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గాపురం బాలకృష్ణ, పోతుగంటి మహేష్, తుమ్మ శీను, బండి యాదయ్య, బోల బాలయ్య, వంకేశ్వరం సిద్దయ్య, నూకం మహేష్, చెన్నయ్యతో పాటు బీజేపీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి ఎప్పటికీ చాకలి ఐలమ్మ మార్గదర్శకం : డిసిసి అధ్యక్షులు పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మాట్లాడుతూ భూస్వామ్య అణచివేతకు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గుండెల్లో ధైర్యంతో నిలబడి భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన ధీశాలి ఐలమ్మని, ఆమె పోరాట పటిమ నేటి తరానికి, ముఖ్యంగా మహిళా లోకానికి ఎప్పటికీ మార్గదర్శకం, గొప్ప స్ఫూర్తిదాయకం అని అన్నారు.



### సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు దండా శ్రీనివాసరావు మృతి నివాళులర్పించిన

## పార్టీ మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, పార్టీ శ్రేణులు





ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు దండా శ్రీనివాసరావు(98) శనివారం సాయంత్రం మరణించారు. ఆయన గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు ఐదుగురు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు రచ్చ నరసింహారావు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాసరావు మరణం పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తీరని లోటు అన్నారు. శ్రీనివాసరావు ఎర్రజెండా పట్ల అత్యంత విశ్వాసం అంకితభావంతో తుది శ్వాస వరకు గ్రామంలో పార్టీని అగ్ర బాగాన నిలపడంలో అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ నాయకులు రాసాల కనకయ్య, ఇంటూరి అశోక్, ఉప సర్పంచ్ రాసాల నవీన్, ఎలమద్ది లెనిన్, గ్రామ సర్పంచ్ దండ రంగయ్య, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.



## పెద్దూర్ తాండలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### వనమహోత్సవంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి మండలం పెద్దూర్ తాండ గ్రామపంచాయతీలో శనివారం అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్డుల వినియోగం, వాటి ద్వారా లభించే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం కోసం ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్, తలకొండపల్లి మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భాస్కర్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి లింగస్వామి, వార్డు సభ్యులు శోభ--శ్రీను, హీరాలాల్, శ్రీను, దీప్లా, గోగ్లీ కిషన్, రూఖి బాష, సక్రి కిషన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దళిత జర్నలిస్టు ఫోరం 11వ రాష్ట్ర మహాసభలకు చంద్రయ్యకు ఆహ్వానం



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 26: దళిత జర్నలిస్టు ఫోరం (డిజెఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభలకు హాజరుకావాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మాజీ జాతీయ అధ్యక్షులు చంద్రయ్యను డిజెఎఫ్ నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల ఆహ్వాన పత్రిక, కరపత్రాన్ని చంద్రయ్యకు అందజేసి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. మహాసభల్లో దళిత జర్నలిస్టుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి తదితర అంశాలపై చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిజెఎఫ్ రాష్ట్ర నాయకులు బండారి రాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామణి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు దానం మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసుదేవ్ కోఆపరేటివ్ బ్యాంక్ కు తెలంగాణ గవర్నమెంట్ బెస్ట్ కోఆపరేటివ్ బ్యాంక్ గా అవార్డు రావడం అభినందనీయం

### రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురం రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** వాసుదేవ్ కోఆపరేటివ్ బ్యాంక్ రెండవ సంవత్సర వార్షికోత్సవ సందర్భంగా జీడిమెట్ల లోని శుభం హోటల్లో చైర్మన్ రామారావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంక్ చైర్మన్ రామారావు ఎంతో కష్టపడి డిపాజిట్ సేకరించి కస్టమర్లను అధిక సంఖ్యలో లోన్లు ఇచ్చి రికవరీ చేయడంలో ఎంతో ముందున్నారని అన్నారు. రామారావు మహిళలకు 90% లోన్ ఇచ్చి వాళ్ళ అభివృద్ధికి తోడ్పడుతూ వారి కుటుంబాలను అభివృద్ధి చెందాలని బ్యాంకు లోన్లు ఇవ్వడం జరుగుచున్నదని తెలిపారు. కస్టమర్లతో మంచి పేరు సంపాదించి వాసుదేవ్ కోఆపరేటివ్ బ్యాంకు ను ఎంతో అభివృద్ధి తీసుకురావడం జరిగింది. రెండు సంవత్సరాలలోనే సుమారు 5000 మంది కస్టమర్లు సంపాదించుకున్నారని అన్నారు. ఈ సంవత్సరం తెలంగాణ గవర్నమెంట్ బెస్ట్ కోఆపరేటివ్ బ్యాంకుగా అవార్డు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. వాసుదేవ్ కోఆపరేటివ్ బ్యాంకు దినదిన అభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా చైర్మన్ రామారావు కి, వారి సిబ్బందికి, వచ్చిన డిపాజిటర్లు, కస్టమర్లు, డైరెక్టర్లకు పేరుపేరునా జే పురంధర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడులోనీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ పనుల కారణంగా ఆదివారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మునుగోడు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది అని అసిస్టెంట్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి తెలిపారు..కస్టమర్లు సహకరించాలని కోరారు.

## టిక్యా తండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని టీక్యా తండా లో స్మార్ట్ రేషన్ కార్డులను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి,గ్రామసర్పంచ్ లావుడ్య జ్యోతి సుధాకర్ నాయక్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం, ్అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా చేరవేసేందుకు ఈ స్మార్ట్ కార్డుల మంజూరు అని, కుటుంబంలో ప్రతి సభ్యునికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తారని అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులను వివిధ ప్రభుత్వ పథకాలలో గుర్తింపుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామవత్ చిన్ని నాగు గ్రామ శాఖ అధ్యక్షుడు లవకుశ దస్రు నాయక్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, బోల్క సైదులు యాదవ్, మద్దెల సురేందర్, వార్డ్ మెంబర్లు , శ్రీధర్ నాయక్ , రాంకోటి, ఉపేందర్, బొల్లేపల్లి సాయి, సికిందర్ రేషన్ డీలర్ సోనీ ,రేషన్ స్మార్ట్ కార్డ్ లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

## కాలినడకన, ఆటోలో తిరుగుతూ ఊరేగింపులను పర్యవేక్షించిన జగ్గారెడ్డి

## రూ.21 లక్షలకు చైతన్య యువజన సంఘం లడ్డూ దక్కించుకున్న జగ్గారెడ్డి





సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 26: సంగారెడ్డి పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఘనంగా జరిగాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వినాయక విగ్రహాల ఊరేగింపులను జగ్గారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. కాలినడకన, ఆటోలో తిరుగుతూ ఊరేగింపుల పరిస్థితిని పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసు, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేశారు. సాయంత్రం 4 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు కింది బజార్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. జగ్గారెడ్డి తన భార్య నిర్మల, కుమార్తె జయ చైతన్య రెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డితో కలిసి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులతో మమేకమై ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంలో జగ్గారెడ్డి పాల్గొని రూ.21 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున లడ్డూను వేలంలో పొందినట్లు ఆయన తెలిపారు. నిమజ్జన వేడుకల్లో ప్రముఖ గాయకుడు జంగి రెడ్డి ఆలపించిన భజనలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, బ్యాండ్ ట్రూప్స్ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పట్టణంలోని ప్రధాన వీధులు భక్తుల సందడితో కిటకిటలాడగా, ఉత్సవ వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి.



## ఉకోండిలో పోషణ మాసం కార్యక్రమం

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు ప్రాజెక్టు పరిధిలోని మునుగోడు మండలం ఊకొండి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారం గురించి, ఎస్ ఎన్ పి ద్వారా అందించే టి హెచ్ ఆర్ వంటకాల రెసిపీ మరియు తయారీ విధానాలను , మెను బోర్డులు డిజిటల్ వేదికల ద్వారా గర్భిణీలు బాలింతలు తల్లులు మరియు ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల సంరక్షకులకు చేరేలా ప్రచారం చేయాలని సూపర్ వైజర్ మిర్యాల నాగమణి అన్నారు. విద్యార్థులకు బలమైన పౌష్టికాహారం అందించాలని సర్పంచ్ పోలగోని విజయలక్ష్మి సైదులు అన్నారు., గ్రామ ఉప సర్పంచ్ కట్లకుంట్ల మల్లేష్ ,పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లు, ఎన్ సుమలత, జె.లింగమ్మ,బి ఉమారాణి, ఆశ, గర్భిణీలు, బాలింతలు ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు..



## భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడింది వీరనారి చాకలి ఐలమ్మ

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గం, కైతలాపూర్ లోని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా కైతలాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, స్థానిక నాయకులు, సంతోష్ చారి, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది

### బిజెపి యువమోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్, మహంకాళి నగర్ లో బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో బిజెపి యువమోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని నినాదం ఇచ్చారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కేశవరావు, జిల్లా నాయకులు రామరాజు, కమలాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగ్ యాదవ్, డివిజన్ బిజెపి అధ్యక్షులు తప్ప రఘు, నరసింహ చారి, రమేష్, సురేష్, చాంద్ పాషా, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి 61వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారు అశోక్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత ఐలమ్మ, అదే విధంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారత దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేపట్టి దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని, వీరి సేవలు ఎప్పటికీ మనం గుర్తుంచుకోవాలి తెలియజేశారు.

## సమాజంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన ఐలమ్మ చరిత్ర చిరస్మరణీయం

### చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకం..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** సమాజంలోని అసమానతలకు ఎదురొడ్డి, వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని , వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం ఖమ్మం , వైరా రోడ్డులోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా డాక్టర్ కేవీ కృష్ణారావు మాట్లాడుతూ ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాదు ట్యాంక్ బండ్ పై పెట్టాలని డిమాండ్ చేశారు . చాకలి ఐలమ్మ భూ పోరాటం , తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు . ఆమె పోరాట పటిమ , ధైర్యసాహసాలు మహిళా శక్తికి ప్రతీకగా నిలిచాయని , నేటి తరానికి కూడా ఆమె జీవితం ఆదర్శప్రాయమని అన్నారు . కొత్త కొండ శ్రీలక్ష్మి మాట్లాడుతూ జనగం జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు . సమాజ హితం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను , వారి సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి , వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు . తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని , మహిళా శక్తిని చాటి చెప్పారని కలెక్టర్ అన్నారు. ఆమె ఆశయాలు , పోరాట విలువలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి.జ్యోతి , దుంపటి నగేష్ , సట్టు వెంకటేశ్వర్లు , ఎడపల్లి భాస్కర్ , పడిగెల కృష్ణవేణి , కనతాల వెంకన్న , వల్లంకొండ కొండలు , ఎడపల్లి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## తల్లిదండ్రులే విశ్వరూపమని తెలియజేసిన ‘ వినాయకుడు పూజనీయుడు

### టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

### విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

### పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** నవయువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూసాపేట్ మహాగణపతి మండపనికి బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆహ్వానం మేరకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విచ్చేసి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తో కలిసి లంబోదరుడికి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగేందుకు ఎలాంటి అవరోధాలు లేకుండా అన్ని విఘ్నాలు తొలగించాలని స్వామివారిని ప్రార్థించడం జరిగింది అన్నారు. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో కొనసాగుతున్న సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులకు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొండకింద పుష్పారెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు యాదగిరి, గోపిశెట్టి రాఘవేందర్, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రమాదేవి, సంధ్య, డివిజన్ ల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, సీనియర్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# విధులను విస్మరించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో చట్టబద్ధ విధులను విస్మరించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ పై విచారణ చేయాలి**

**జెన్ జీ యువత రాహుల్ గాంధీ పోరాటానికి దేశ వ్యాప్తంగా మద్దతు తెలపాలి**

**పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** సర్ పేరుతో ఎన్నికల ప్రక్రియలో అవకతవకలకు పాల్పడుతున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే భర్త రఫ్ చేయాలని పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బీజేపీ కావాలనే కుట్ర పూరితంగా జ్ఞానేశ్ కుమార్ ను సీఈసీగా నియమించింది. గతంలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమీషనర్ ను సీజెఐ ఇతర సభ్యులతో కూడిన కమిటీ ఎంపిక చేసే సాంప్రదాయం ఉండేది. ఇప్పుడు ప్రధాన మంత్రి, కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా ఇద్దరూ కావాలని సిజేఐను తప్పించి కేంద్ర ఎన్నికల కమీషనర్ ను నియమించారు. నిబంధనలకు విరుద్ధంగా ఫారం- 6 ను మార్చడం, ఓటర్ల జాబితా డేటాను కేంద్రీకరించడం, ఈసీఐనెట్ వ్యవస్థ ద్వారా అర్హులైన ఓటర్లకు న్యాయం చేయడంలో విఫలమవడం వంటి తీవ్రమైన తప్పిదాలకు పాల్పడ్డారన్నారు. 13 కోట్ల పేర్ల తొలగింపుపై విచారణ జరపాలి, ఈసీఐనెట్, ఈఆర్ నెట్ డేటాబేస్లపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని, ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్ల పేర్లు తొలగించడంపై దర్యాప్తు చేయాలని ఈసీఐనెట్ వంటి కేంద్రీకృత ఐటీ వ్యవస్థ ద్వారా ఓటర్ల డేటాలో మార్పులు చేసే విధానం ఉంటే, క్షేత్రస్థాయిలో చట్టబద్ధమైన అధికారాలు కలిగిన ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ పాత్ర, వారి పర్యవేక్షణ, బాధ్యత ఏమిటో ఎన్నికల సంఘం స్పష్టం చేయాలి. ఓటర్ల డేటా ఎవరు మార్చారు? ఎప్పుడు మార్చారు? ఏ కారణంతో మార్చారు? ఏ అధికారి అనుమతితో మార్చారు? అనే వివరాలకు ఆడిట్ ట్రయల్ ఉండాలి. అవసరమైన మేరకు ఆ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కేంద్రీకృత డిజిటల్ వ్యవస్థల విషయంలో భద్రతా ప్రమాణాలు, అధికారాల విభజన, జవాబుదారీతనం వంటి అంశాలపై స్పష్టత ఉండాల్సిన అవసరం ఉంది. ఓటర్ల పేర్ల తొలగింపుపై పూర్తి వివరాలు వెల్లడించాలి. సర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు డ్రాఫ్ట్ జాబితాల నుంచి తొలగించబడినట్లు నివేదికలు వెలువడ్డాయి. అయితే పేర్ల తొలగింపు ఏ కారణాలపై జరిగింది? ఎంతమంది పేర్లు తొలగించారు? ఎంతమంది అభ్యంతరాలు తెలిపారు? ఎన్ని పేర్లు తిరిగి చేర్చారు? అనే పూర్తి వివరాలను రాష్ట్రాల వారీగా, నియోజకవర్గాల వారీగా ఎన్నికల సంఘం బహిరంగపరచాలని నేను డిమాండ్ చేస్తున్నాను. 'సర్ ప్రక్రియకు సంబంధించిన నిర్ణయాలు, ఫారం- 6లో మార్పులు, ఓటర్ల జాబితా డేటా నిర్వహణ తదితర అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి 14 సందర్భాలలో అభ్యంతరాలను నమోదు చేసిన అంశం తాజాగా బయటికి వచ్చిన విషయం తెలిసిందే. అధికారిక విధులను ఉల్లంఘించారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన పూర్తి డేటా, తొలగింపుల వివరాలు, కొత్తగా చేర్చిన పేర్లు, అభ్యంతరాలు, అప్పీళ్ల పరిష్కారం వంటి సమాచారాన్ని ప్రజల ముందుంచాలి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన రాజ్యాంగ హక్కు. అందువల్ల ఓటర్ల జాబితా తయారీ, సవరణ, పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, డేటా మార్పులు వంటి ప్రతి దశలో పారదర్శకత, చట్టబద్ధత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని నేను స్పష్టం చేస్తున్నాను అని అన్నారు. ఎన్నికల సంఘం పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలి అన్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నాయకత్వంలోని ఎన్నికల సంఘం ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తకుండా ప్రతి నిర్ణయం చట్టబద్ధంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండేలా చూడాలి అన్నారు. అదే సమయంలో, ఎన్నికల సంఘం అన్ని నిర్ణయాలు ముగ్గురు కమిషనర్ల ఏకాభిప్రాయంతోనే జరిగాయని ఎన్నికల సంఘం వర్గాలు స్పష్టం చేసిన విషయాన్ని కూడా నేను ప్రస్తావిస్తున్నాను. వివిధ స్థాయిల్లో నమోదైన అభ్యంతరాలపై పూర్తి వివరాలను బహిరంగపరచడం ద్వారా ప్రజలకు స్పష్టత ఇవ్వాలి అన్నారు. రాహుల్ గాంధీ సంవత్సరం నుండే ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నాడు. 'జెన్ జీ' యువత రాహుల్ గాంధీకి తోడుగా ఉండాలి అన్నారు. కాంగ్రెస్ మీకు అండగా ఉంది తెలంగాణలో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడుతామని, తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కు కాపాడబడేలా ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుంది. మోడీ మెడలు వంచి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలి రాహుల్ గాంధీ పోరాటానికి దేశ వ్యాప్తంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టితో కూడిన నాయకత్వానికి గుర్తింపుగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్--2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు'ను అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేసారు. జ్ఞానేశ్వర్ కుమార్ అక్రమాలపై పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నామని అన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తూర్పు కమాన్ వద్ద ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, గుడెపు నాగరాజు, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున, రంగమోహన్, మేకల మహేష్, రమణ, కూకట్‌పల్లి రజక సంఘం అధ్యక్షుడు బాలరాజుతో పాటు రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి లోని మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవింద రావు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం, అప్పలనర్సింహపురం గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫార్సు తో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడాలి గోవింద రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యం తదితర కారణాలతో చికిత్స పొందిన వారు ముఖ్యమంత్రి సహాయనిది ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా లబ్ధిదారులు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఎర్రబోయిన నర్సయ్య,పసుపులేటి ఉపేందర్, అనాసాగరం ఉప సర్పంచ్ షేక్ మదార్, పల్లెబోయిన లక్ష్మీ నారాయణ, వార్డ్ మెంబర్ కోడిరెక్క వినోద్, అప్పలనర్సింహపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిన గోవిందరావు, సతీష్, పొన్నగాని రామ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తాళ్లూరి పుట్టిన రోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తాళ్ళూరి పుట్టిన రోజు సందర్భంగా జనసేన రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులతో ఆయన నివాసంలో ప్రత్యక్షంగా కలసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, వేముల మహేష్, శ్రీనివాస గోవిందా, ముంతాజ్, సృజన, పలువురు కీలక నాయకులు, జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు.



## భూ బాధితుల పోరాటానికి ఫలితం?

**శ్రీనివాసరావు సస్పెన్షన్.. కార్యాలయం ఎదుట సంబరాలు**

**అవినీతి అధికారికి జిల్లాలో ఎక్కడా పోస్టింగ్ వద్దు!'**



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** యాదాద్రి భువనగిరి జిల్లాలోని గుండాల తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన అధికారి శ్రీనివాసరావు సస్పెండ్ అయ్యారన్న సమాచారంతో భూ బాధితులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగిన సమయంలో తాము పలు ఇబ్బందులు ఎదుర్కొన్నామని బాధితులు తెలిపారు. తమ సమస్యలను గతంలో పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావుపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు తెలియడంతో తమకు ఉపశమనం కలిగిందని వారు అన్నారు.

**" జిల్లాలో ఎక్కడా పోస్టింగ్ వద్దు"**

శ్రీనివాసరావుకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఏ తహశీల్దార్ కార్యాలయంలోనూ విధులు కేటాయించవద్దని భూ బాధితులు జిల్లా ఉన్నతాధికారులను కోరారు. భూ సమస్యల పరిష్కారానికి వచ్చే రైతులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీనివాసరావుకు జిల్లాలోని ఏ తహశీల్దార్ కార్యాలయంలోనూ పోస్టింగ్ ఇవ్వొద్దు. భూ సమస్యలపై వచ్చే ప్రజలకు సత్వర పరిష్కారం కల్పించాలి. కార్యాలయాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉన్నతాధికారులు పర్యవేక్షణ పెంచాలి.

## ప్రగతి నగర్‌లో ఘనంగా కూచిపూడి నృత్య ప్రదర్శన



**క్రైమ్ మిర్రర్, హయత్‌నగర్:-** హయత్ నగర్ లోని ప్రగతి నగర్ కాలనీ ఫేజ్--2 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సాయి కూచిపూడి నిత్యనికేతన్ నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువ కళాకారులు సంప్రదాయ కూచిపూడి నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణలో కళాకారులు వివిధ నృత్యాంశాలను ప్రదర్శించారు. నృత్య ప్రదర్శనలో కళాకారుల హావభావాలు, లయ, తాళం, అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి హాజరైన కాలనీ వాసులు, తల్లిదండ్రులు కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ కళలను, ముఖ్యంగా కూచిపూడి నృత్యాన్ని భావితరాలకు పరిచయం చేసి, చిన్నారుల్లో కళల పట్ల ఆసక్తిని పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, తల్లిదండ్రులకు, కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. కూచిపూడి ప్రదర్శనతో ప్రగతి నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది.



## సంగారెడ్డి ప్రజలంతా నా కుటుంబ సభ్యులే

**రూ.21 లక్షలకు చైతన్య యువజన సంఘం లడ్డూ వేలంలో దక్కించుకున్న జగ్గారెడ్డి**



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 26: సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలంతా తన కుటుంబ సభ్యులేనని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డిలో జరిగిన గణపతి నిమజ్జన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓల్డ్ బస్టాండ్ వద్ద చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక లడ్డూ వేలంలో జగ్గారెడ్డి పాల్గొని రూ. 21 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. "జగ్గారెడ్డి కుటుంబం అంటే భార్య, కొడుకు, కూతురు మాత్రమే కాదు.. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే" అని పేర్కొన్నారు. సంగారెడ్డి ప్రజల తరఫునే లడ్డూ వేలంలో పాల్గొన్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా తన ఆధ్వర్యంలో పండుగలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేలంలో దక్కించుకున్న లడ్డూ ప్రసాదాన్ని అక్కడికక్కడే తన కుటుంబ సభ్యుల ద్వారా ప్రజలకు పంచిపెట్టారు. శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు జరిగిన నిమజ్జన వేడుకలను జగ్గారెడ్డి పర్యవేక్షించారు. కింది బజార్ చెరువు వద్ద ఏర్పాటు చేసిన భారీ క్రేన్ల ద్వారా విగ్రహాల నిమజ్జనాన్ని పరిశీలించారు. విగ్రహాల ఊరేగింపుతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆటోలో, కాలినడకన తిరుగుతూ ట్రాఫిక్ పరిస్థితిని పర్యవేక్షించారు.

## బాలాజీ నగర్ లో ఘనంగా అనిత కిరణ్ జన్మదిన వేడుకలు





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** బాలాజీ నగర్ డివిజన్ కి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, సోషల్ మీడియా వారియర్ అనిత కిరణ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బాలాజీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శిరీష బాబురావు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకురాళ్లు కవిత, స్వప్న, ప్రేమలత, మేఘన, శైలజ, మమత, దివ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్

# క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ 2వ వార్షికోత్సవ వేడుకలు

ఉత్తమ సొసైటీ" అవార్డు అందుకున్న వాసుదేవ్ కోఆపరేటివ్ సొసైటీ

రెండు సంవత్సరాల కాలంలో 25 వేల కోట్ల రుణాలను అందించాం

పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలకే అధిక ప్రాధాన్యత

రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో బ్రాంచ్ లను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధం

భవిష్యత్తులో 2లక్షల మందికి చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం

వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ కావూరి రామారావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్) :** వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో 2వ వార్షికోత్సవ వేడుకలు శనివారం షాపూర్ నగర్ లోని శుభం హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, సిబ్బంది, డైరెక్టర్లు, శ్రేయోభిలాషులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. 24 ఆగస్టు 2024న ప్రారంభమైన వాసుదేవ్ సొసైటీ తన రెండేళ్ల ప్రయాణంలో సాధించిన ప్రగతి, సభ్యులకు అందిస్తున్న సేవలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను ఈ సందర్భంగా వివరించింది.

**వాసుదేవ్ సొసైటీకి "ఉత్తమ సొసైటీ" అవార్డు**

వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యమైన ఘట్టంగా తెలంగాణ ప్రభుత్వ సహకార సంఘాల శాఖ ద్వారా వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడకు "ఉత్తమ సొసైటీ" అవార్డు లభించిన విషయాన్ని వెల్లడించారు. సొసైటీ పనితీరు, సభ్యులకు అందిస్తున్న సేవలు, సహకార రంగంలో అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం వాసుదేవ్ సొసైటీకి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ అవార్డు సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, సభ్యులు, శ్రేయోభిలాషుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపు అని యాజమాన్యం పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వ సహకార సంఘాల శాఖతో పాటు సంబంధిత సహకార శాఖ అధికారులు అందించిన ప్రోత్సాహానికి సొసైటీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ కావూరి రామారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీడిమెట్ల సిఐ కె రవికుమార్, డి ఎండ హెచ్ ఓ కావూరి మల్లికార్జునరావు, ఇండియన్ బ్యాంక్ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రామారావు, కోస్టల్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ టి ఈశ్వరచంద్ర రావు, ఇండస్ట్రియలిస్ట్, ఎబిలిటీ ఇంజినీరింగ్ ఆదినారాయణ, జాగృతి అర్బన్ బ్యాంక్ ప్రొఫెషనల్ డైరెక్టర్ శ్రీరామ్




బాబుజి, రామకృష్ణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి లు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**వాసుదేవ్ సొసైటీ ప్రగతి ప్రస్థానం**

వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సభ్యుల్లో పొదుపు అలవాటును పెంపొందించడం, ఆర్థిక క్రమశిక్షణను ప్రోత్సహించడం, పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడం, అవసరమైన సమయంలో సభ్యులకు రుణ సదుపాయాలను అందించడం అనే లక్ష్యాలతో ప్రారంభమైంది. ప్రారంభమైన రెండు సంవత్సరాల వ్యవధిలోనే సొసైటీ తన కార్యకలాపాలను క్రమంగా విస్తరించుకుంటూ ముందుకు సాగుతోంది.

ప్రస్తుతం సొసైటీకి దాదాపు 5,000 మంది సభ్యులు, సుమారు 30 మంది సిబ్బంది ఉన్నారు. జీడిమెట్ల, ఉప్పల్, రాంపల్లి క్రాస్ రోడ్, కూకట్ పల్లి, శంషాబాద్ ప్రాంతాల్లో శాఖల ద్వారా సభ్యులకు సేవలు అందిస్తోంది. సభ్యుల అవసరాలకు అనుగుణంగా సేవింగ్స్ అకౌంట్లు, ఫిక్స్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, మంత్లీ ఇన్కమ్ స్కీమ్, రుణ సదుపాయాలు వంటి వివిధ ఆర్థిక సేవలను అందిస్తోంది. ఈ సందర్భంగా వాసుదేవ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ కావూరి రామారావు మాట్లాడుతూ, వాసుదేవ్ సొసైటీకి లభించిన "ఉత్తమ సొసైటీ" అవార్డు ఒక్కరి కృషికి సంబంధించినది కాదని, ఇది సభ్యులు, డైరెక్టర్లు, సిబ్బంది, శ్రేయోభిలాషుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపు అని అన్నారు. సభ్యులు తమపై ఉంచిన నమ్మకం, విశ్వాసమే వాసుదేవ్ సొసైటీ అభివృద్ధికి ప్రధాన బలమని తెలిపారు. వాసుదేవ్ సొసైటీ లక్ష్యం కేవలం ఆర్థిక లావాదేవీలు




నిర్వహించడం మాత్రమే కాదని, సభ్యుల ఆర్థిక అవసరాలకు అండగా నిలిచి, పొదుపును ప్రోత్సహించి, పరస్పర సహకారంతో సమిష్టి ఆర్థిక అభివృద్ధికి బలమైన వేదికగా సొసైటీని తీర్చిదిద్దడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**భవిష్యత్ ప్రణాళికలు**

రాబోయే రోజుల్లో వృత్తిపరమైన నిర్వహణ, మెరుగైన సభ్య సేవలు, సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత సేవలు, బాధ్యతాయుతమైన రుణ విధానాలు, సేవా విస్తరణ ద్వారా సొసైటీని మరింత బలోపేతం చేయాలని యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. పారదర్శకత, మంచి పాలన, నిబంధనల పాటింపు, సభ్యుల విశ్వాసం ప్రధానంగా తీసుకుని స్థిరమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని యాజమాన్యం తెలిపింది. 2వ వార్షికోత్సవం సందర్భంగా సభ్యులు, సిబ్బంది చేసిన సేవలను గుర్తించి అభినందించారు. సొసైటీ భవిష్యత్ ప్రణాళికలను కూడా ఈ సందర్భంగా వివరించారు.

**వాసుదేవ్ ప్రస్థానంలో మరో మైలురాయి**

తెలంగాణ ప్రభుత్వ సహకార సంఘాల శాఖ నుండి లభించిన "ఉత్తమ సొసైటీ" అవార్డు వాసుదేవ్ సొసైటీ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని యాజమాన్యం పేర్కొంది. ఈ గుర్తింపు భవిష్యత్తులో మరింత బాధ్యతతో, మెరుగైన సేవలతో సభ్యులకు సేవ చేయడానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. సొసైటీ అభివృద్ధికి సహకరిస్తున్న సభ్యులు, డైరెక్టర్లు, సిబ్బంది, సహకార శాఖ అధికారులు, అతిథులు, శ్రేయోభిలాషులందరికీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.



## 8లక్షల 10వేలకు గణనాథుని లడ్డును దక్కించుకున్న ఆర్జెఆర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) అల్మాస్గూడలో రామాంజనేయ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి అల్మాస్గూడ గణేశుడి లడ్డుకు నిర్వహించిన వేలంపాటలో ఎనిమిది లక్షల పదివేలకు గణనాథుని లడ్డును రామిడి జంగారెడ్డి అసోసియేషన్ వారు దక్కించుకున్నారు. అసోసియేట్ సభ్యులు రామిడి అరవింద్ రెడ్డి, రామిడి సాయి చరణ్ రెడ్డి, రామిడ్డి అఖిల్ రెడ్డి, రామిడి దీక్షిత్ రెడ్డి, రామిడి రామ్ రెడ్డి, రామిడ్డి కృష్ణారెడ్డిలకు రామాంజనేయ భక్తి భజన మండలి వారు లడ్డును అందజేయడం జరిగినది.

## మదర్స విద్యార్థి అదృశ్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టూర్ కాలనీలోని మొహద్-ఉల్-పిక్ర్-ఎ-ఇస్లా మదర్సాలో చదువుకుంటున్న విద్యార్థి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంటుంది. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన మహమ్మద్ సలామత్, తండ్రి మొహమ్మద్ సయీమ్, వయస్సు 14 సంవత్సరాలు, టూర్ కాలనీలోని మొహద్-ఉల్-పిక్ర్-ఎ-ఇస్లా మదర్సాలో చదువుకుంటున్న ఇతను ఈనెల 23న ఉదయం ఏడు గంటలకు మదర్సా నుండి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి మదర్సా కు చేరుకోలేదని, చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించలేదని మదర్సాలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రహ్బర్ ఇస్లాం, తండ్రి షేక్ కలీం, వయస్సు 39 నుండి ఫిర్యాదు రావడం జరిగిందని, ఆచూకీ తెలిసినవారు సమీప పోలీస్ స్టేషన్కు లేదా 8712662388, 8712662677 నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## బీహార్ డీఎస్పీల రెండో విడత ఇన్సర్వీస్ శిక్షణ ముగింపు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ పోలీస్ అకాడమీలో బీహార్ పోలీస్ అకాడమీకి చెందిన 54 మంది డీఎస్పీలకు సెప్టెంబర్ 21 నుంచి 26 వరకు నిర్వహించిన ఆరు రోజుల ఇన్సర్వీస్ శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు రెండు రాష్ట్రాల పోలీసుల మధ్య అనుభవాల మార్పిడికి, నేరాల నియంత్రణలో సమన్వయానికి దోహదపడతాయన్నారు. ప్రస్తుతం సైబర్ క్రై మ్స్, నార్కోటిక్ డ్రగ్స్, ఆర్గనైజ్డ్, ఆర్థిక మోసాలు వంటి ప్రత్యేక నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. నార్కోటిక్స్ బ్యూరో సహకారంతో ఇప్పటి వరకు 47 బ్యాచ్‌లలో సుమారు 7 వేల మంది పోలీసులు, ఎకై ?సజ్ అధికారులకు శిక్షణ అందించినట్లు వివరించారు. అలాగే సైబర్ నేరాలపై ఏఐ ఛాంపియన్స్, ఎన్‌సీఆర్‌బీ, బిపిఆర్అండ్‌డి ఆధ్వర్యంలో ప్రత్యేక కోర్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న బీహార్ డీఎస్పీలు తమ అనుభవాలను పంచుకుంటూ గోల్కొండ, రామోజీఫిల్మ్‌సిటీ, చార్మినార్, ట్యాంక్‌బండ్ సందర్శనలు ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె.ప్రసాద్, డీఎస్పీ ఆదూరి శ్రీనివాసరావు, 54 మంది బీహార్ డీఎస్పీలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అబ్దుల్ నహీర్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.





## చాకలి ఐలమ్మ.. మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి..

మన్మోహన్ సింగ్ సేవలు స్మరణీయం..

గుండాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో :-** గుండాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలను నాయకులు కొనియాడారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అదేవిధంగా దేశ ఆర్థిక వ్యవస్థకు, అభివృద్ధికి డాక్టర్ మన్మోహన్ సింగ్ అందించిన సేవలను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. ఆర్థిక సంస్కరణలు, దేశ ప్రగతిలో ఆయన పాత్రను కొనియాడుతూ ఆయనకు ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ, మన్మోహన్ సింగ్‌ల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్తా, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొడిచేటి వెంకన్న గౌడ్, సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, యం.డి. షర్ఫుద్దీన్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ రెడ్డి, ఆవుల శీను, కుమార్, పరిశరాములు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** నేలకొండపల్లి మండల సెంటర్లో తెలంగాణ పోరాట తొలి వీరనారి సాకలి ఐలమ్మ 131 వ జయంతి కార్యక్రమం వివిధ పార్టీల సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి సందర్భంగా ఈ సభకు బిజెపి మండల అధ్యక్షుడు పాదార్తి సుధాకర్ అధ్యక్ష వహించారు ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలదండ నివాళులర్పించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ మండల నాయకులు పగిడి కత్తుల నాగేశ్వరరావు సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంజనీ ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడి కత్తుల వీరయ్య హనుమంతరావు బిజెపి నాయకులు మన్నె కృష్ణ జ్ఞాన రత్నం శ్రీను టిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు ఆనాడు తెలంగాణ సాయుధ రహితంగా పోరాటంలో చాకలి ఐలమ్మ విరోచితంగా పోరాడిందని కొనియాడారు భూస్వాములు జాగ్రత్తలు జమీందారులకు వ్యతిరేకంగా నెట్టిశాకి విముక్తి కావాలని భూమి కోసం గుత్తి కోసం సాగిన పోరాటంలో ఐలమ్మ కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా అన్నారు బడుగు బలహీన వర్గాల ప్రజలంతా ఐక్యమత్యంగా ఉండి ఐలమ్మ వారసత్వాన్ని కొనసాగించాలని ఈ సభలో పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు పార్టీలకతీతంగా సామాజిక మార్పుకై ఉద్యమించాలని కోరారు.



## నేలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛతాహీ సేవ లో మొక్క నాటిన కొడాలి గోవింద రావు




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా కోదాడ ఖమ్మం జాతీయ రహదారి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవింద రావు పాల్గొని మొక్కను నాటారు. అనంతరం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం తప్పనిసరిగా ఒక మొక్కను నాటాలన్నారు. ప్రతి ఇంట్లో చెట్లను పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవచ్చని ఆయన అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి వాతావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.ఎర్రయ్య రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు అనాసాగరం ఉప సర్పంచ్ షేక్ మదార్ నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు పల్లెబోయిన లక్ష్మీ నారాయణ వార్డు మెంబర్ కోడిరెక్క వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్వేల్ బన్సీలాల్ నగర్‌లో ఘనంగా వినాయకుడి లడ్డూ వేలం





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బుద్వేల్‌లోని బన్సీలాల్ నగర్‌లో శ్రీనివాస సేవా సమితి-2026 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. భక్తులు, స్థానికులు ఆసక్తిగా పాల్గొన్న ఈ వేలంలో లడ్డూను దక్కించుకునేందుకు పోటీ నెలకొంది. వేలం పాటలో ఓమర్ పాషా, వెంకటేష్, నవాజ్ అహ్మద్ కలిసి రూ.1,12,500లకు గణనాథుని లడ్డూను కైవసం చేసుకున్నారు. లడ్డూను దక్కించుకున్న వారికి నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో విజేతల కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భక్తులు, స్థానిక యువత, సమితి సభ్యులు పాల్గొన్నారు.



## జగిత్యాల అర్బన్: 15వ వార్డులో ఘనంగా 'ఈసీసీఈ డే' వేడుకలు...!

**జగిత్యాల, (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సెక్టార్ పరిధిలోని 15వ వార్డులో పోషణ మాసం సందర్భంగా ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (జుజజజు) డే వేడుకలను నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలతో పాటలు పటించడం, కథలు చెప్పించడం, డ్రాయింగ్ వేయించడం వంటి సృజనాత్మక కార్యకలాపాలను తల్లుల సమక్షంలో ప్రత్యక్షంగా నిర్వహించారు.

**ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్న ముఖ్యాంశాలు:** పిల్లల సమగ్ర అభివృద్ధి: అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను పంపడం వల్ల వారిలో భాషాభివృద్ధి, మానసిక వికాసం, భావోద్వేగాలు మరియు శారీరక ఎదుగుదల మెరుగవుతాయని తెలిపారు.

**తల్లిదండ్రుల బాధ్యత:** రెండున్నర ఏళ్లు దాటిన పిల్లలను విధిగా అంగన్వాడీకి పంపాలని, ఇంట్లో కూడా పిల్లలకు కథలు చెప్పి టీచర్లు నేర్పిన విషయాలను అడిగి తెలుసుకుంటూ ప్రోత్సహించాలని కోరారు.

**పోషకాహారం:** పిల్లల ఎదుగుదలకు నిత్యం ఆకుకూరలు, కూరగాయలు, మిల్లెట్స్, పండ్లు, పాలు, గుడ్లు వంటి పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మమత, వార్డు ఆఫీసర్ లావణ్య, ఆశా వర్కర్ స్వరూప, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, వైశాలి, అలాగే గర్భిణులు, బాలింతలు, పిల్లలు, తల్లులు, అమ్మమ్మలు, నానమ్మలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ఏకశిల అడ్మినిస్ట్రేటివ్ భవనంలో శనివారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి అడ్మినిస్ట్రేటివ్ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె.ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ్‌ముఖులు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ఆత్మగౌరవ పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఐలమ్మ సేవలకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణం చేయడంతో పాటు ట్యాంక్‌బండ్‌తో సహా వివిధ ప్రాంతాల్లో ఆమె విగ్రహాలను ఏర్పాటు చేసి గౌరవించిందని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆదూరి శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఫణి, అడ్మినిస్ట్రేటివ్ సూపరింటెండెంట్ ఆనందరెడ్డి, రాజకీరణ్, ఇండోర్, ఔట్ డోర్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కనకమామిడి నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు ..

### శుభాకాంక్షలు తెలిపిన శంకర్ గౌడ్,రామకృష్ణ గౌడ్..




**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** ప్రముఖ వ్యాపార వేత్త, సంఘ సేవకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనక మామిడి నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు హఫీజ్ పేట్ లోనీ వారి నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి పి సి సి జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ హాజరై నరేందర్ గౌడ్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. శంకర్ గౌడ్, బండి రామకృష్ణ గౌడ్ లు పాల్గొనీ శాలువాలతో సత్కరించి కనకమామిడి నరేందర్ గౌడ్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలనీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ స్పందిస్తూ..నా జన్మదిన సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు అని తెలిపారు.

## అంగన్‌వాడీల నుంచి లంచం వసూలు

### అవినీతి నిరోధక శాఖకు చిక్కిన శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారిణి పద్మ!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) మెట్‌పల్లి :** అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల్లో ఎలాంటి తప్పులు ఎత్తిచూపకుండా ఉండేందుకు లంచం డిమాండ్ చేసిన మెట్‌పల్లి శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారిణి దరోజు పద్మ శనివారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు దొరికిపోయారు.

**రూ. 63 వేలకు డిమాండ్:** మెట్‌పల్లి పట్టణ పరిధిలో మొత్తం 21 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాలపై తాను నిర్వహించే తనిఖీల సమయంలో ఎలాంటి ప్రతికూల నివేదికలు రాయకుండా, అనుకూలంగా వ్యవహరించడానికి ఆమె లంచం డిమాండ్ చేశారు. ఒక్కో కేంద్రం నుండి నెలకు వెయ్యి రూపాయల చొప్పున, మూడు నెలల కాలానికి గానూ మొత్తం రూ. 63,000 చెల్లించాలని ఒత్తిడి తెచ్చారు.

**కార్యాలయం బయటే పట్టుబడ్డ అధికారిణి**

లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఈ విషయమై అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. వారి వ్యూహం ప్రకారం శనివారం మెట్‌పల్లిలోని కార్యాలయ ప్రాంగణం వెలుపల బాధితుడి నుండి నిందితురాలు దరోజు పద్మ లంచం సొమ్ము రూ. 63,000 నేరుగా తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి రసాయన పరీక్షల అనంతరం నగదును స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు**

అధికారిక పదవిని దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడినందుకు గానూ ఆమెను అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను రిమాండ్ నిమిత్తం కరీంనగర్‌లోని ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఉచిత సహాయక సంఖ్య 1064 కు సంప్రదించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో బీసీ సంక్షేమ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. బీసీ సంక్షేమ రాష్ట్ర నాయకులు మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్యగౌడ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కారదర్శి మునుకుంట్ల సత్యానారయణగౌడ్,కో ఆప్షన్ మెంబర్ గంగ రాములు, ఉడుగు రమేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఆదిమూలం శంకర్ , టిఆర్ఎస్ పార్టీ నారాయణపూర్ మండల అధ్యక్షుడు నరి నరసింహ,బీసీ ఐటీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ సూర్య అన్న బోయిన,మలిగే నర్సింహ, వీరమళ్ళ యాదయ్య,బాతరాజు యాదయ్య, మలిగే బాలరాజ్, లింగస్వామి, రమేష్ , రాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాపట్టణ కేంద్రంలోని ఆమె విగ్రహానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం నిజాం సర్కార్ కు, దొరలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఆమె పోరాటం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదని, నేటి యువత ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం గౌరవ సలహాదారులు బోడిగే సుదర్శన్, కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మల్ల వెంకటేశం గౌడ్, సీనియర్ పాత్రికేయుడు రెబ్బ కుమారస్వామి,కొండూరు సత్తయ్య, ఎదురు గట్ల పెద్ద యాదగిరి, యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరిపాలనా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్. విద్యాసాగర్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె పోషించిన పాత్ర, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొని చాకలి ఐలమ్మకు శ్రద్ధాంజలి ఘటించారు.

## ఎస్‌జీటీ ఉపాధ్యాయ సమస్యలపై శివరాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనునాయక్‌కు వినతి




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఎస్‌జీటీ ఉపాధ్యాయ సమస్యలపై శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీను నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌జీటీ ఉపాధ్యాయులు క్లాస్ రూమ్‌లలో పాఠాలు చెప్పేకన్నా బోధనేతర పనులు ఎక్కువగా ఉన్నాయి అవి తగ్గించాలని ప్రతి క్లాస్‌కు ఒక టీచర్‌ను ఇవ్వాలని, ఎఫ్ఎల్ఎన్ వల్ల ఉపాధ్యాయులకు మానసికంగా ఒత్తిడి ఎక్కువ అయిందని, జీవో 25ను సవరించాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పీఎస్ హెచ్ఎం పోస్ట్ ఇవ్వాలన్నారు. ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో ఓటు హక్కు ఇవ్వాలన్నారు. జేఏసీ చైర్మన్ మారం జగదీష్ ఎస్‌జీటీలపై చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ఆయన చేసి వాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. తెలంగాణలో దాదాపు 41,000 ఎస్‌జీటీలు పని పచేస్తున్నారన్నారు. వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం సబబు కాదన్నారు. మీరు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బాలకష్ణ మదగని, ఎస్‌టీయూ మండల అధ్యక్షులు కామిశెట్టి వెంకటయ్య, కాంప్లెక్స్ సెక్రటరీ ఎం.షాలిని, ఆర్పీ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌జీటీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవం

## పత్తికుంటలో దాదాపు 10 వేల విగ్రహాల నిమజ్జనం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్‌లో వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. వినాయక చవితి నుంచి అనంత చతుర్దశి వరకు రాజేంద్రనగర్ పత్తికుంటలో చిన్నవి, పెద్దవి కలిపి దాదాపు 10 వేల వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయింది. నిమజ్జనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జూలై 30న జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని నిమజ్జన ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, విద్యుత్, మంచినీటి సరఫరా, భద్రత తదితర అంశాలపై సమన్వయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్, ఎంఆర్ఓ రాములు, ఇంజినీరింగ్ విభాగం ఎస్సీ నరేందర్ గౌడ్, డీఈ యాదయ్య, ఏఈ మూర్తి, రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ బోసు, లా అండ్ ఆర్డర్ సీఐ వెంకటేష్, వాటర్ వర్క్స్ హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం సాయిలక్ష్మి, డీజీఎం జోహార్, విద్యుత్ శాఖ ఎస్సీ గోపయ్య, డీఈ రత్నాకర్, ఏడీ వెంకటేష్, ఏఈ దుర్గాప్రసాద్, ఆర్అండ్‌బీ డీఈ పూనం, శానిటేషన్ ఏడీ అభిషేక్ భరద్వాజ్, ఏఈ రాజేష్, ఇరిగేషన్ భాను తదితర అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించారు. నిమజ్జన సమయంలో పోలీస్, ట్రాఫిక్, శానిటేషన్ సిబ్బంది ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగింది. ఈ సందర్భంగా భాగ్యనగర్ గణేష్ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై. శ్రీధర్, జాయింట్ కన్వీనర్లు బొక్క బాల్‌రెడ్డి, బండారి బాలకృష్ణ, యుద్ధపు వేణుగోపాల్, డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ తదితరులు నిమజ్జన ఏర్పాట్లలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానిక ఉత్సవ కమిటీ నాయకులు పి. రవీందర్, రఘుమారెడ్డి, రవి, సతీష్, జ్ఞానేశ్వర్, సురేష్ ముదిరాజ్, స్వామి, శశిధర్, అరుణ్, లక్ష్మణ్, గణేష్, నరసింహ, భాస్కర్ యాదవ్, గుడిసె యాదయ్య, పంబాల రాజు, పెంటయ్య, జంగయ్య, గిర్ని శివ, వై. గోపాల్, కే. సురేష్, వై. అభినవ్, ఎస్. రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య, జిల్లా కార్యదర్శి పున్నమిని మల్లేష్ యాదవ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు బొమ్మరాజు నరసింహ, హన్సరాజ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు, భజన మండళ్లు, భక్తులు, ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, నవజ్యోతి యూత్ క్లబ్ నాయకులు అందరికీ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు ఆహ్వానం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడు, పద్మశాలి చేనేతల ఆత్మబంధువు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, చేనేత సహకార సంఘం ఆమనగల్లు అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ తెలిపారు.. ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 9:30 గంటలకు ఆమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి కులబాంధవులు, అన్ని బీసీ కులాల నాయకులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, చేనేత కార్మికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గాజుల శ్రీనివాస్ కోరారు.

## హోటళ్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26:** జీహెచ్ఎంసీ ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని సాగర్ రహదారిపై ఉన్న హోటళ్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డీసీ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ రహదారిపై ఉన్న పలు హోటళ్లలో నాణ్యత, ధరల నియంత్రణ పాటించడం లేదన్నారు. సాధారణ, మధ్య తరగతి ప్రజలు భరించ లేనంతగా రేట్లు పెంచారని ఆరోపించారు. హోటళ్ల పరిసరాలు, వంటగదుల్లో పరిశుభ్రత పాటించడం లేదన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు విరివిగా హోటళ్లలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు బచ్చిగళ్ల రమేష్, బీజేపీ 53, 56 డివిజన్ల అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి, నందగిరి సురేష్, కంచనాని దాసు తదితరులు పాల్గొన్నారు.

## జ్వరం చికిత్స పొందుతూ మహిళ మృతి.. కేసు నమోదు

### మైలార్‌దేవ్‌పల్లిలో ఘటన



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జ్వరం కారణంగా చికిత్స పొందుతున్న ఓ మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బాబుల్‌రెడ్డి నగర్‌కు చెందిన రమేష్ కుమార్ , తన భార్య సరస్వతికి సెప్టెంబర్ 23 నుంచి జ్వరం వస్తుండటంతో చికిత్స చేయిస్తున్నాడు. సెప్టెంబర్ 25న ఉదయం సుమారు 10:30 గంటలకు సరస్వతిని బాబుల్‌రెడ్డి నగర్‌లోని వంశీ ఫార్మాకు తీసుకెళ్లగా, అక్కడ వైద్యుడు పరీక్షించి చికిత్స అందించి ఇంటికి పంపించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే అదే రోజు సాయంత్రం ఆమెకు తల తిరగడంతో సుమారు 6:30 గంటలకు మరోసారి వంశీ ఫార్మాకు తీసుకెళ్లారు. ఆమెను పరీక్షించిన వైద్యుడు మెరుగైన వైద్యం కోసం వెంటనే మరో ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో రమేష్ కుమార్ తన భార్యను జోయ్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడి డ్యూటీ వైద్యుడు పరీక్షించి, అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై రమేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మహిళ మృతికి సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తులో వెల్లడించనున్నట్లు పోలీసులు తెలిపారు.

# సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ఐసిడిఎస్ చింతపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ సక్కుబాయి

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** గర్భిణీ స్త్రీలు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ చింతపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ సక్కుబాయి అన్నారు. నాంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోషణ మాసంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గా శనివారం పోషకాహార మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ఆకుకూరలు పండ్లు పప్పు చిరుధాన్యాలతో తయారుచేసిన పోషకాలతో కూడిన ఆహారాన్ని ఇవ్వడం వల్ల వారు ఆరోగ్యంగా ఉంటారని, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని నాంపల్లి మర్రిగూడ చింతపల్లి మండలాల్లో పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న ఆహారం విలువలను సిడిపిఓ సక్కుబాయి వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాల పోస్టుల కోసం మొదటి విడతలో నోటిఫికేషన్ జారీ చేయగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు ఇంటర్మీడియట్ క్వాలిఫికేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది ఇంటర్మీడియట్ లో వచ్చిన మార్కులతో పాటు ఇంటర్వ్యూలో 10 మార్కుల ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు ఇప్పటికీ చండూరు రెవెన్యూ కేంద్రంగా ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరిగాయి మరో విడత నోటిఫికేషన్ ద్వారా మిగతా ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి రామకృష్ణ శర్మ మండల తాసిల్దార్ అంబటి ఆంజనేయులు అంగన్వాడి టీచర్లు ఎదుల్ల మదర్ తెరిసా, నాంపల్లి ఇందిరమ్మ, నల్లవెల్లి నవనీత, మెగావత్ కవిత, జ్యోతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి మధుబాన్ కాలనీలో ఘనంగా వినాయకుడి లడ్డూ వేలం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మధుబాన్ కాలనీ గల్లీ కా గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి లడ్డూ వేలం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలు, ఉత్సాహంతో నిర్వహించారు. 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుని లడ్డూలకు భక్తులు, స్థానికులు ఆసక్తిగా వేలంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వేలంలో మరిది నరేష్ రెడ్డి రూ.3,01,000లకు ఒక లడ్డూను కైవసం చేసుకున్నారు. అలాగే మరో లడ్డూను పోలీస్ పటేల్ పుండరీకం రూ.1,00,000లకు సొంతం చేసుకున్నారు. వేలంలో లడ్డూలను దక్కించుకున్న విజేతలకు ముఖ్య అతిథి తోకల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా లడ్డూలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో 11 రోజుల పాటు వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన యూత్ సభ్యులను అభినందించారు. లడ్డూ వేలంలో విజేతలుగా నిలిచిన నరేష్ రెడ్డి, పుండరీకంకు శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుని ఆశీస్సులు వారి కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎం. నరసింహారెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి, అచ్చిరెడ్డి, బుచ్చిరెడ్డి, రాజ్‌కుమార్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జయసింహారెడ్డి, నర్సిరెడ్డి, జనార్దన్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు, యువత హాజరై లడ్డూ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గంధంగూడ జన్నారం ఫేజ్-1లో ఘనంగా వినాయకుడి లడ్డూ వేలం



గండిపేట(క్రైమ్ మిర్రర్): బండ్లగూడ జాగిర్ పరిధిలోని గంధంగూడ జన్నారం ఫేజ్-1లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డూ వేలం పాట కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలం కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొన్నారు. వేలం పాటలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ రూ.57,000లకు గణనాథుని లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా లడ్డూను కైవసం చేసుకున్న తలారి ప్రేమ్ కుమార్‌కు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ఆయన కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తలారి రమేష్, రాజు, సాయి శరణ్, భువన, శ్రీనివాస్, రాజారాం, అరుణ్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## ఉప్పర్‌పల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధీర వనిత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) 131వ జయంతిని పురస్కరించుకుని ఉప్పర్‌పల్లిలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఉప్పర్‌పల్లిలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన ఐలమ్మ నాటి నిజాం పాలనలో భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని కొనియాడారు. తన భూమి, తన పంటపై హక్కు కోసం ఆమె చూపిన తెగువ, ఆత్మస్థైర్యం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఐలమ్మ రగిలించిన పోరాట స్ఫూర్తి చుట్టుపక్కల గ్రామాలకు విస్తరించి, నిజాం వ్యతిరేక సాయుధ పోరాటానికి బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. పీడిత ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఆమె స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. మహిళలు అబలలు కాదని, అన్యాయాన్ని ఎదిరించి ధైర్యంగా పోరాడగలరని ఐలమ్మ తన జీవితంతో నిరూపించారని అన్నారు. అన్యాయాన్ని ఎదుర్కొనే విషయంలో ఆమె చూపిన ధైర్యం, ఆత్మస్థైర్యం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగించడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్‌గూడ పార్టీ అధ్యక్షులు సామ ఇంద్రపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించారు.

## గ్యాస్ సిలిండర్ పేలుడు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

### ఇటీవల జరిగిన ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలు.. ఇల్లు, సామగ్రి దగ్ధం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామ పరిధిలోని రామగిరిలో రెండు మూడు రోజుల క్రితం గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో మద్దిలేటి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సిలిండర్ పేలడంతో ఇంట్లో భారీగా మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో వంట సామగ్రితో పాటు నగదు, బంగారం, పప్పు, బియ్యం, దుస్తులు తదితర వస్తువులు కాలిపోయాయి. ఈ ఘటనపై స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. ఆయన ఆదేశాల మేరకు ఈరోజు శ్రీపురం హరీష్‌రెడ్డి, గుండాల గణేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**రామకృష్ణాపూర్, సెప్టెంబరు 26( క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రజక సంఘం అధ్యక్షుడు నడిగోట తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, రజక సంఘ ప్రతినిధులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నైజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు. “భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి” కోసం ఆమె సాగించిన ఉద్యమం బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కుల సాధనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా భాగస్వాములు కావాలని, ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి–రాజా రమేష్ దంపతులు, స్థానిక వార్డ్ కౌన్సిలర్ కూతురి ప్రభాకర్, రజక సంఘం గౌరవ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య, డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వోద్నాల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

**ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: ఎస్. వెంకటేష్**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన బిడ్డ, ధీర వనిత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) 131వ జయంతిని పురస్కరించుకుని కాటేదాన్‌లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లకు చెందిన ముఖ్య నాయకులతో కలిసి కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన చాకలి ఐలమ్మ నాటి నిజాం పాలనలో భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని కొనియాడారు. భూమి, భుక్తి కోసం సాగిన పోరాటంలో దొరల పెత్తనాన్ని ధిక్కరించి, తన పొలంలో పండిన పంటను కాపాడుకునేందుకు ఆమె ప్రాణాలకు తెగించి పోరాడారని గుర్తుచేశారు. ఐలమ్మ రగిలించిన పోరాట స్ఫూర్తి చుట్టుపక్కల గ్రామాలకు వ్యాపించి, నిజాం వ్యతిరేక సాయుధ పోరాటానికి బలమైన పునాది వేసిందని వెంకటేష్ పేర్కొన్నారు. పీడిత ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఆమె ఒక దిక్సూచిగా నిలిచారని అన్నారు. మహిళలు అబలలు కాదని, అన్యాయాన్ని ఎదిరిస్తే ధైర్యంగా పోరాడగలరని తన పోరాటం ద్వారా ఐలమ్మ నిరూపించారని తెలిపారు. అన్యాయాన్ని ఎదుర్కొనే విషయంలో ఆమె చూపిన తెగువ, ఆత్మస్థైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఐలమ్మ ఆశయాలను, పోరాట స్ఫూర్తిని కొనసాగించడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్. వెంకటయ్య, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్, మైసిరెడ్డి, బాలరాజు యాదవ్, ఎస్. అశోక్ కుమార్, రామస్వామి, కొంపల్లి జగదీష్ నేత, జంపుల భగవాన్ దాస్, సునీల్, పద్మ, పుష్ప, రాజు, మోహన్, శేఖర్, సూరి, నాని, అఖిల్, తుకారం, గడ్డం మహేష్ తదితరులతో పాటు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## శంషాబాద్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

**ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన బిడ్డ, భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) 131వ జయంతి వేడుకలను పురస్కరించుకుని శంషాబాద్ సిద్ధాంతి వద్ద ఆమె విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన ఐలమ్మ నాటి నిజాం పాలనలో భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. తన భూమి, తన పంటపై హక్కు కోసం ఐలమ్మ ప్రాణాలకు తెగించి పోరాడారని, ఆమె రగిలించిన పోరాట స్ఫూర్తి చుట్టుపక్కల గ్రామాలకు విస్తరించి నిజాం వ్యతిరేక సాయుధ పోరాటానికి బలమైన పునాది వేసిందని ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. పీడిత ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఐలమ్మ స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. మహిళలు అబలలు కాదని, అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం, ఆత్మస్థైర్యంతో పోరాట స్ఫూర్తిని ప్రదర్శించగలరని ఐలమ్మ తన జీవితంతో నిరూపించారని తెలిపారు. అన్యాయాన్ని ఎదుర్కొనే విషయంలో ఆమె చూపిన తెగువ, ధైర్యం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు.

## పెద్ద తాళ్లకుంట వద్ద బతుకమ్మ నిమజ్జన ఘాట్ ఏర్పాటు చేయాలి

**ఫుట్‌పాత్‌లపై ఇంటర్‌లాకింగ్ టైల్స్ వేయాలి**

**జోనల్ కమిషనర్‌కు బీజేపీ నేతల వినతి**




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని హైదర్‌గూడ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద తాళ్లకుంట (బతుకమ్మ కుంట) వద్ద బతుకమ్మ నిమజ్జనానికి శాశ్వత ఘాట్, ఇమ్మర్షన్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం కుంట డ్రైనేజీ నీటితో నిండిపోయి అపరిశుభ్రంగా మారిందని, నిమజ్జనం సమయంలో మహిళలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. కుంట వద్ద బోర్ ఏర్పాటు చేసి నీటిని పార్కు, నిమజ్జన అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాత్రి వేళల్లో తగినంత లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు కుంట చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జన ప్రాంతాన్ని శుభ్రపరచడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా పిల్లర్ నంబర్ 143, గోల్డెన్ ప్యాలెస్ హోటల్ నుంచి చిన్న అనంతగిరి శివాలయం మీదుగా పాండురంగ్ నగర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లను అభివృద్ధి చేయాలని కోరారు. ఫుట్‌పాత్‌లపై చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు పిచ్చి మొక్కలు, పొడవైన గడ్డి పెరిగిపోయాయని, దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడద పెరుగుతోందని తెలిపారు. ప్రజలు, శివాలయానికి వచ్చే భక్తులు, కాలినడకన వెళ్లే వారికి ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో ఫుట్‌పాత్‌లను వెంటనే శుభ్రం చేయించి ఇంటర్‌లాకింగ్ పార్కింగ్ టైల్స్ వేయాలని కోరారు. దీనివల్ల చెత్త వేయకుండా నియంత్రించడంతో పాటు ప్రాంతం పరిశుభ్రంగా, సుందరంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి. సత్యనారాయణ ముదిరాజ్, సాబాధ విజయ్ కుమార్, కుక్కునూరి కిరణ్ చారి, కాకులారం కృష్ణ కిట్టు, గొరిగి రాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిశీలించి త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని వారు జోనల్ కమిషనర్‌ను కోరారు.

# సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**ఉచిత వైద్య శిబిరంలో 183 మందికి వైద్య పరీక్షలు**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** సీనియర్ సిటిజన్స్ వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని సీనియర్ సిటిజన్స్ ఆఫ్ మణికొండ ఆధ్వర్యంలో శనివారం ఎంప్లాయిస్ కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్ పక్కన ఉన్న మహిళా మండలి కమ్యూనిటీ హాల్‌లో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి మెడికవర్ హాస్పిటల్, హైటెక్ సిటీ నుంచి వైద్య బృందం హాజరై సేవలు అందించింది. గైనకాలజీ, ఆప్తమాలజీ, డెంటల్, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు, దంత పరీక్షలు తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 183 మంది ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల్లో కొంతమందికి గుండె సంబంధిత సమస్యలు, కంటి సమస్యలు, అధిక రక్తపోటు, షుగర్‌తో పాటు దంత సమస్యలు ఉన్నట్లు వైద్యులు గుర్తించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమం సీనియర్ సిటిజన్స్ ఆఫ్ మణికొండ జనరల్ సెక్రటరీ రఘు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. సీనియర్ సిటిజన్స్ ఫౌండర్ రామానుజన్, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, పెంటా రెడ్డి, మల్లేశం, వెంకటరమణయ్య, ఎంపీ ప్రసాద్, రామారావు, రామచంద్రరావు, సురేష్ బాబు, బుజ్జి, మనోహర్, బాలకిషన్, గోవర్ధన్ రెడ్డి, హనుమంత రెడ్డి, వెంకట రెడ్డి తదితరులతో పాటు సీనియర్ సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొడకండ్ల నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉమెన్స్ వైస్ ప్రెసిడెంట్ సీహెచ్. ఇందిరా, వందన తదితరులు కార్యక్రమానికి హాజరై వైద్యులను సత్కరించారు. ఈ సందర్భంగా రఘు సతీష్ కుమార్ మాట్లాడుతూ వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతిరోజూ తగినంత నిద్ర, ముఖ్యంగా సుమారు 8 గంటల నిద్రకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆకుకూరలు మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, ప్రతిరోజూ నడక, వ్యాయామం చేయాలని అన్నారు. సాధ్యమైనంత వరకు తమ పనులను తామే చేసుకోవడం, రాత్రివేళ తక్కువగా భోజనం చేయడం, ఉదయం మొలకలు వంటి పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ ఆరోగ్య పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా ఇటువంటి ఉచిత ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# రజక సోదరుల కోరిక మేరకు స్వంత ఖర్చులతో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహ ఏర్పాటు చేసిన కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ శేఖర్ ముదిరాజ్

**ఆర మైసమ్మ చౌరస్తాలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతిని పురస్కరించుకొని ఆరే మైసమ్మ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. రజక సోదరుల కోరిక మేరకు, వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే విధంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్ ముదిరాజ్గన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. సమాజం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు పరిచయం చేయడంతో పాటు, వారి త్యాగాలను స్మరించుకోవాలనే ఉద్దేశంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు శేఖర్ ముదిరాజ్ తెలిపారు. చాకలి ఐలమ్మ గారు తెలంగాణ ప్రజల హక్కుల కోసం, పేదలు మరియు అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి అని, ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని శేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆమె జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ప్రజల మధ్య ఆమె స్ఫూర్తిని చిరస్థాయిగా నిలిపే అవకాశం లభించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రజక సోదరులు తమ కోరికను తన దృష్టికి తీసుకువచ్చిన అనంతరం, చాకలి ఐలమ్మ గారి సేవలను గౌరవిస్తూ ఆరే మైసమ్మ చౌరస్తాలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నానని శేఖర్ ముదిరాజ్ తెలిపారు. ప్రజల అభిమానం, రజక సోదరుల కోరిక, సమాజం పట్ల తనకున్న బాధ్యతతో ఎలాంటి ప్రభుత్వ నిధులు లేదా ఇతరుల సహాయం లేకుండా స్వంత ఖర్చులతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఆర మైసమ్మ చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కావడం పట్ల రజక సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ విగ్రహం కేవలం ఒక జ్ఞాపక చిహ్నంగా కాకుండా, చాకలి ఐలమ్మ గారి ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తిని భావితరాలకు గుర్తుచేసే స్ఫూర్తి కేంద్రంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. సమాజం కోసం పోరాడిన మహనీయులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చాకలి ఐలమ్మ జీవితం, ఆమె పోరాటం, ఆత్మగౌరవం, ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆమె చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజలు, రజక సోదరులు, మహిళలు, యువత, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు అంజన్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు భీమార్జున రెడ్డి, మహాలింగం, నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు నాగేష్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, పవన్ సాయి, ఎస్. శ్రీనివాస్, నాగరాజు, స్వామి, గణేష్, ఈగ లక్ష్మణ్, కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ రజక సంఘం అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు నీలగిరి రాజ్‌కుమార్, మాజీ అధ్యక్షులు పరుపుగళ్ల రాజు, యాదయ్య, వెంకటేష్, కిషన్, శ్రీనివాస్, సంతాపురం బాలరాజ్, నీలగిరి భరత్‌తో పాటు రజక సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాటి ఎల్లారెడ్డి రూ.1,46,000లకు వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్నారు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డూ వేలం పాట కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలం కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ ఏడాది నిర్వహించిన లడ్డూ వేలంలో నలుగురు పోటీ పడగా.. పాటి ఎల్లారెడ్డి రూ.1,46,000లకు వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పాటి ఎల్లారెడ్డి కుటుంబంపై గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం గత ఏడాది రూ.1,32,000లకు వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్న వెంకట్ (కిట్టు)ను శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులు, స్థానికులు, యువతకు శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.